PRGI No. APTEL/26/A0119,
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శనివారం 10 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 10 | పేజీలు : 12 | వెల : 4/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# గత పాలకుడి పాలన.. ప్రస్తుత పాలనను గమనించండి



- ఆయన బొమ్మలు సర్వే రాళ్లపై ముద్రించేందుకు రూ.660 కోట్లు ఖర్చు
- పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకోడానికి మరో రూ.22 కోట్లు
- సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు?
- పాసు పుస్తకాల పంపిణీలో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు

**రాయవరం**

ప్రభుత్వం ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకంతో మీ ఆస్తిపై మీకు పూర్తి భరోసా వస్తుంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరం గ్రామంలో శుక్రారం ఏర్పాటు చేసిన మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రైతులకు సీఎం పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. రీసర్వే పూర్తి అయిన 6688 గ్రామాల్లోని భూములకు సంబంధించి 22.33 లక్షల పాస్ పుస్తకాలను సిద్ధం చేశాం. సర్వే చేసిన రికార్డులను మరోమారు తనిఖీ చేసి రైతులు చెప్పిన వివరాలు కూడా నమోదు చేసుకుంటున్నాం. ఈకేవైసీ పూర్తి అయ్యాకే పాస్ పుస్తకం ముద్రించి జారీ చేస్తాం. ఎక్కడా అవినీతి లేకుండా, పెత్తనం లేకుండా మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సభ ద్వారా ఇస్తున్నాం. ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసే విషయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి. క్షేత్రస్థాయి వరకూ రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల - మిగతా3లో



## భారత విదేశాంగ విధానం ఊగిసలాడుతోంది

- ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ మౌనం సరికాదు!
- చైనా కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల యోచనపై ఖర్గే ఫైర్
- గల్వాన్‌లో అమరులైన సైనికులను మోదీ అవమానించారు
- చైనాకు భారత ప్రధాని క్లీన్‌చిట్ ఇచ్చారు
- ఇప్పుడు చైనా కంపెనీలకూ రెడ్ కార్పెట్ పరుస్తున్నారు
- ధ్వజమెత్తిన కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అంతా భాగస్వామ్యం కావాలి

- ఓపీ, ఐపీ, ఇతర సేవలు పెరిగాయి..
- రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగాం
- దాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు
- కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోంది



**విజయవాడ**

ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి - మిగతా3లో



## గాజాలో పాక్ సైన్యం వద్దు... నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం

- గాజాలో శాంతి పరిరక్షణ దళంలో పాకిస్థాన్ పాత్రను తిరస్కరించిన ఇజ్రాయెల్
- నమ్మకం, దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టీకరణ
- హమాస్‌కు పాక్ ఉగ్రసంస్థలతో సంబంధాలున్నాయని ఇజ్రాయెల్ ఆరోపణ
- ముందు హమాస్‌ను పూర్తిగా నిర్మూలించాకే పునర్నిర్మాణం అంటున్న ఇజ్రాయెల్

## 'బీజేపీ అంటే భ్రష్ట జనతా పార్టీ'



- డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలపై రాహుల్ ఫైర్
- పేదలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపణ
- బీజేపీలో పై నుంచి కింది స్థాయి వరకు అవినీతి, అధికార దుర్వినియోగం వ్యాప్తి చెందింది



## మోదీ ఫోన్ చేయలేదన్న అమెరికా వ్యాఖ్యలపై స్పందించిన భారత్

- మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారన్న భారత్
- పరస్పర ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు సంప్రదింపులుజరిపాయని వెల్లడి
- పలుమార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చామన్న భారత్

## మైనింగ్ రంగంలో ప్రపంచ దేశాలపై ఆధారపడే పరిస్థితిని మారుద్దాం




- క్రిటికల్ మినరల్స్ రంగంలో వేల్యూ యాడెడ్ పరిశ్రమలు రావాలి
- ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థకు ' ఓఎఐఏ సిల్వర్ అవార్డు' ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
- గుజరాత్‌లో నిర్వహించిన రాష్ట్రీయ ఖానిజ్ చింతాన్ షివిర్ 2026లో మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి**

దేశానికి అవసరమైన క్రిటికల్ మినరల్స్ కోసం ప్రపంచంపై ఆధారపడకుండా ఇక్కడే తయారు చేసుకున్నప్పుడే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వయం సమృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ నినాదం సాకారం చేసుకునే అవకాశం కలుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు - మిగతా3లో

## ఘోర ప్రమాదం.. బస్సు లోయలో పడి ఏడుగురు మృతి



## దేశంలో ఆందోళనలు... ట్రంప్‌పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్ర ఆగ్రహం

- ఇతర దేశాలకు చెప్పే ముందు సొంత దేశంపై దృష్టి సారించాలని ట్రంప్‌కు సూచన
- విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని సహించేది లేదని హెచ్చరిక
- ఇతర దేశాధ్యక్షుడిని సంతోష పెట్టేందుకు సొంత వీధులను నాశనం చేస్తున్నారని ఆగ్రహం

## ఆచారం, సంప్రదాయం.. సంక్రాంతి



- సంక్రాంతి గొప్పదనాన్ని భావి తరాలకు తెలిపేలా పండుగ చేసుకుందాం
- కులాల మధ్య చిచ్చు పెడితే ఉపేక్షించను
- పిఠాపురం ప్రజల మధ్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- పలుకరిస్తూ ఆనందంగా ముందుకు సాగిన పవన్ కళ్యాణ్

**పిఠాపురం**

ఆచారం.. సంప్రాదాయం కలగలిపి సంక్రాంతి అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తన నియోజకవర్గం పిఠాపురం ప్రజలని కలుసుకునేందుకు ఆయన శుక్రవారం పట్టణంలో క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. కాలినడకన ప్రజల వద్దకు వెళ్లి, వారితో ముచ్చటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పిఠాపురం ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ ను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనురాగాలకు నిలువటద్దాలు. వాటి మూలాలను, గొప్పతనాన్ని ముందుకు తీసుకెళ్లాలి తప్ప - మిగతా3లో

# ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నైతిక విలువల కమిటీ సమావేశం అయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు సభా కార్యక్రమాలకు హాజరు కాకుండానే, అన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలను పొందుతున్నారనే ఫిర్యాదులపై ఈ కమిటీ చర్చించింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ నిబంధనలను ధిక్కరిస్తూ, సభా కార్యక్రమాలకు గైర్హాజరవుతున్న ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై ఎథిక్స్ కమిటీ సీరియస్ అయింది. శాసనసభ సమావేశాలకు రాకుండా పార్టీ నిర్ణయం పేరుతో బయటే ఉంటున్న ఈ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఖజానా నుండి అందే జీతాలు, టీఏ , డీఏ లను మాత్రం క్రమంతప్పకుండా తీసుకుంటున్నట్లు కమిటీ ప్రాథమికంగా గుర్తించింది. ప్రజాప్రతినిధులుగా ప్రజల గొంతుకను సభలో వినిపించాల్సిన బాధ్యతను విస్మరించి, కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం పదవులను వాడుకోవడం నైతికంగా నేరమని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. స్పీకర్ కూడా ఈ విషయంలో అత్యంత కఠినంగా ఉండాలని భావిస్తున్నారు. సభకు రావడం అనేది ఎమ్మెల్యేల హక్కు మాత్రమే కాదు, అది వారి ప్రాథమిక బాధ్యత. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ సభను బహిష్కరించడం శాసనసభను అవమానించడమే అని స్పీకర్ కార్యాలయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం, స్పీకర్ అనుమతి లేకుండా వరుసగా 60 రోజుల పాటు సభకు హాజరుకాకపోతే సదరు సభ్యత్వంపై అనర్హత వేటు వేసే అధికారం సభకు ఉంటుంది. అయితే, ఇప్పుడు జీతాల రికవరీ , ఇతర కఠిన చర్యల దిశగా అడుగులు పడుతున్నాయి శాసనసభ నిబంధనల ప్రకారం ఎథిక్స్ కమిటీ స్పీకర్‌కు సిఫారసులు చేసే అవకాశం ఉంది. సభకు హాజరుకాని రోజులకు సంబంధించిన జీతాన్ని, అలవెన్సులను నిలిపివేయడం లేదా రికవరీ చేయడం, నిబంధనల ఉల్లంఘన తీవ్రతను బట్టి నిర్దిష్ట కాలం పాటు సభ నుండి సస్పెండ్ చేయడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, నిరంతరం గైర్హాజరవుతున్న వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని సభకు నివేదించడం చేయవచ్చు. ప్రస్తుతం ఈ వ్యవహారంలో ఆ ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి, వివరణ కోరాలని కమిటీ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. వారిచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే వీరిపై కఠిన చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు తుది నివేదిక సమర్పించనుంది. విపక్ష హోదా లేదన్న సాకుతో సభకు రాకుండా తప్పించుకుంటున్న ఎమ్మెల్యేలకు ఈ పరిణామం ఒక పెద్ద హెచ్చరికగా మారనుంది.

**చీలక తప్పదంటున్న యనమల**

వైఎస్ జగన్ అసెంబ్లీ కార్యకలాపాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తే, వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం ఆయనకు తెలియకుండా రిజిస్టర్లో సంతకాలు చేయడం ఆ పార్టీలో అంతర్గత విభేదాలను ప్రతిబింబిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పరిణామాలు భవిష్యత్తులో వైసీపీలో చీలికకు దారితీయెచ్చని అభిప్రాయపడ్డారు. సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రజలు వారిని ఎన్నుకుంటే సమావేశాలను బహిష్కరించడాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 (4) ప్రకారం అనర్హత వేటు పడుతుందనే భయంతోనే వారు ఇలా చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

# యాక్టివ్ పాలిటిక్స్‌కు జెంటిల్ మ్యాన్ గుడ్ బై



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మృదుస్వభావిగా, వివాదరహితుడిగా పేరున్న బీజేపీ సీనియర్ నేత, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల విజయం తర్వాత, తన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టతనిస్తూ.. "ఇకపై ఎన్నికల్లో పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటా" అని ప్రకటించడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కేవలం తప్పుకోవడమే కాదు, తన కుటుంబం నుంచి కూడా ఎవరూ రాజకీయాల్లోకి రారని చెప్పడం ద్వారా ఆయన వారసత్వ రాజకీయాలకు తాము దూరమని స్పష్టం చేశారు.కామినేని శ్రీనివాసరావు మౌలికంగా రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాదు. ఆయన వృత్తి రీత్యా వైద్యుడు. లండన్ లాంటి ప్రదేశాల్లో ఉన్నత వైద్య విద్యను అభ్యసించిన ఆయన, తొలినాళ్లలో వైద్య సేవల్లోనే నిమగ్నమయ్యారు. అయితే, ఎన్టీఆర్ హయాం నుంచే ఆయనకు రాజకీయ ప్రముఖులతో, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, వెంకయ్య నాయుడు వంటి అగ్రనేతలతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఆ సాన్నిహిత్యం, ప్రజాసేవ చేయాలనే తపన ఆయన్ని ప్రత్యక్ష రాజకీయాల వైపు నడిపించింది. 2014 ఎన్నికలు కామినేని రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైనవి. అప్పటి టీడీపీ–బీజేపీ పొత్తులో భాగంగా కైకలూరు నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన ఘన విజయం సాధించారు. ఆ విజయంతో చంద్రబాబు మంత్రివర్గంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఒక డాక్టర్‌గా వైద్య శాఖ మంత్రి పగ్గాలు చేపట్టడం ఆయనకు బాగా కలిసొచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం, ఎన్టీఆర్ వైద్య సేవ వంటి పథకాల అమలులో ఆయన తనదైన ముద్ర వేశారు.కామినేని శ్రీనివాసరావు రాజకీయ నిబద్ధతకు 2018 ఒక ఉదాహరణగా నిలిచింది. అప్పట్లో ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై నిరసనగా టీడీపీ కూటమి నుంచి బయటకు వచ్చింది. చంద్రబాబుతో వ్యక్తిగతంగా మంచి స్నేహం ఉన్నప్పటికీ, పార్టీ నిర్ణయానికి కట్టుబడి కామినేని మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ సమయంలో ఆయన చేసిన ఉద్వేగభరిత ప్రసంగం అసెంబ్లీలో అందరినీ ఆకట్టుకుంది.తాజా ప్రకటనలో ఆయన చెప్పినట్లుగా.. 2019 తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండాలని భావించారు. కానీ, 2024 ఎన్నికల సమయంలో మళ్లీ పొత్తులు కుదరడం, స్థానికంగా ప్రజలు, పార్టీ శ్రేణులు, అధినాయకత్వం ఒత్తిడి తేవడంతో ఆయన పోటీ చేయక తప్పలేదు. అయితే, ఈసారి ప్రజలు ఆయనకు ఊహించని మెజారిటీని కట్టబెట్టారు. కూటమి అభ్యర్థిగా కైకలూరు నుంచి భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఈ గెలుపు ఆయన వ్యక్తిగత ఇమేజ్‌కి నిదర్శనం.తాజాగా ఆయన చేసిన ప్రకటనలో ఒక పరిణతి కనిపిస్తుంది. పదవులను పట్టుకుని వేలాడకుండా, గెలిచినప్పుడే గౌరవంగా తప్పుకోవాలనే ఆయన నిర్ణయం అభినందనీయం. "రాజకీయాలకు అతీతంగా పని చేసి పేరు తెచ్చుకుంటా" అని ఆయన చెప్పడం, రాబోయే రోజుల్లో ఆయన పూర్తిస్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించనున్నారని స్పష్టం చేస్తోంది.రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నంత మాత్రాన పాలనలో అలసత్వం ఉండదని ఆయన తేల్చిచెప్పారు. కైకలూరులో అక్రమాలు, అన్యాయాలు జరిగితే సహించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం ద్వారా తన అధికారిక బాధ్యతలను గుర్తుచేశారు. ఇక, సంక్రాంతి పండుగ వేళ జూదాలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు అని పిలుపునివ్వడం, యువత పెడదోవ పట్టకుండా ఆయన చూపిస్తున్న శ్రద్ధకు అద్దం పడుతోంది.మొత్తానికి, సౌమ్యుడిగా, 'జెంటిల్ మ్యాన్ పొలిటీషియన్'గా పేరు తెచ్చుకున్న కామినేని శ్రీనివాస్.. తన తాజా నిర్ణయంతో మరోసారి విలువల రాజకీయాలకు ప్రాధాన్యతనిచ్చినట్లయింది.

# అనకాపల్లిపై పట్టు కోసం




**విశాఖపట్టణం :** సీఎం రమేష్. తెలుగు స్టేట్స్‌లో పాపులర్ లీడర్. గతంలో టీడీపీలో ఉన్నా..ఇప్పుడు బీజేపీలో ఉన్నా..ఆయన స్టైలే వేరు. లాబీయింగ్ చేయడంలో ఆయన తర్వాతే ఎవరైనా అన్న పేరుంది. కడప జిల్లాకు చెందిన సీఎం రమేశ్ ప్రస్తుతం బీజేపీ తరుపున అనకాపల్లి ఎంపీగా ఉన్నారు. గత ఎన్నికల వరకు సీఎం రమేశ్ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచింది లేదు. రాజ్యసభకు నామినేట్ అవుతూ పెద్దల సభకు వెళ్లే వారు. గత ఎన్నికల్లో అదును చూసి మరి..కూటమి ఊపులో నామినేట్ పదవులకు స్వస్తి చెప్పి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. కడప జిల్లా నుంచి వచ్చి అనకాపల్లిలో ఎంపీ ఏంటీ.. అంటూ మొదట కొందరు విమర్శలు చేసినా, సీఎం రమేశ్‌కు వచ్చిన మెజార్టీ చూశాక అప్పట్లో అందరూ షాక్ అయ్యారట.ఫస్ట్ టైమ్ డైరెక్ట్ ఎలక్షన్స్‌లో ఎంపీగా పోటీ గెలిచిన..సీఎం రమేశ్ తన పొలిటికల్ ఫ్యూచర్‌పై డెప్త్‌గా ఫోకస్ పెట్టారట. ప్రజలతో నిత్యం టచ్‌లో లేకపోతే లాంగ్ టర్మ్ పాలిటిక్స్ చేయడం కష్టమని భావించి అనకాపల్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారట. అనకాపల్లిని తన పర్మినెంట్ సీటుగా చేసుకునే ప్లాన్ చేస్తున్నారట. ఇకపై తన రాజకీయ క్షేత్రం అనకాపల్లే అంటూ అనుచరులకు సంకేతాలు ఇస్తున్నారట సీఎం రమేష్.చంద్రబాబుకు కుప్పం, జగన్‌కు పులివెందుల తరహాలో సీఎం రమేశ్ అంటే అనకాపల్లి అనేలా గ్రౌండ్ వర్క్ చేసుకుంటూ పోతున్నారట. తనకంటూ ఓ పర్మినెంట్‌గా ఓ సీటు లేకపోతే ఎన్నికలు వచ్చిన ప్రతీసారి నియోజకవర్గాన్ని వెతుక్కోవడం, అక్కడ అంతా సెట్ చేసుకోవడం కష్టమైన పని అని భావిస్తున్నారట. అందుకే అనకాపల్లి ప్రజల మనసును గెలచుకునేలా పనిచేసి..తన సీటును పదిలం చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట.సీఎం రమేశ్ అనకాపల్లిపై ఫోకస్ పెట్టడానికి రాజకీయ, సామాజిక, ఆర్థిక కారణాలు చాలానే ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. అనకాపల్లిలో బీసీ ఓటర్లు అత్యధికం. బీసీలు ఎవరి పక్షనా ఉంటే వారికే పట్టం. సీఎం రమేశ్ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు కూడా అధికంగానే ఉన్నాయి. టీడీపీకి అనకాపల్లి కంచుకోట. ఇక్కడైతే తనకు ఎలక్షన్ చేయడం చాలా ఈజీ అని సీఎం రమేశ్ భావిస్తున్నారట. అందుకే అనకాపల్లిని తన సొంత, శాశ్వత నియోజకవర్గంగా చేసుకునే ఎత్తుగడ వేస్తున్నారట.క్యాంప్ ఆఫీస్ పెట్టి నిత్యం ప్రజలకు తన తరుపున..అధికారులు, అనుచరులు అందుబాటులో ఉండేలా చూస్తున్నారట. తరుచూ నియోజవకర్గంలో పర్యటిస్తూ..శుభకార్యాలు, పరామర్శలు ఉంటే నేరుగా సీఎం రమేశే హాజరవుతున్నారట. ఆయన అందుబాటులో లేకపోతే, తన సోదరుడు లేకపోతే కుమారుడు నియోజకవర్గ వ్యవహారాలు చూసుకుంటున్నారట.అయితే అనకాపల్లి జిల్లాలో అర్సలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్కు, డేటా సెంటర్, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా ప్రాజెక్టులు రానున్నాయి. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ అనుమతులుతో రావాల్సినవే. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు చేస్తున్న కృషిని కూడా సీఎం రమేశ్ గట్టిగానే ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అనకాపల్లి అంటే సీఎం రమేష్ అని గుర్తుకొచ్చేలా ఎత్తులు వేస్తున్నారనే టాక్ ఇటీవల ఊపందుకుంది.అయితే ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎన్నికలప్పుడు లోకల్, నాన్ లోకల్ స్లోగన్ బలంగా వినిపిస్తుంటుంది. ప్రత్యర్థులు, సొంత పార్టీలో ఉండే ఆశవాహులు వాడే లోకల్, నాన్ లోకల్ వెపన్‌ను సీఎం రమేష్ ఎలా ఫేస్ చేస్తారో చూడాలి.

## గత పాలకుడి పాలన..

## ప్రస్తుత పాలనను గమనించండి

-మొదటిపేజీ తరువాయి

పంపిణీ జరగాలి. ఓ యజ్ఞం తరహాలో ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు అందించాలని కోరుతున్నాం. జారీ అయిన పాస్ పుస్తకాల్లో తప్పులు దొర్లితే నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత పాలకుడు రూ.660 కోట్ల రూపాయలు సర్వే రాళ్లపై బొమ్మలు ముద్రించడానికి ఖర్చు పెట్టాడు. పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకోడానికి రూ.22 కోట్లు. 77 లక్షల సర్వే రాళ్లపై అతని ఫోటో వేయించుకున్నారు. వాటన్నిటినీ సరి చేయించాం. ఆర్వోఆర్, ఎఫ్ లైన్ లాంటి రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. బలవంతంగా 22ఏ జాబితాలో పెట్టేసిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నాం. ఇప్పుడు మళ్లీ రీసర్వే చేసి 6688 గ్రామాల్లో గ్రామసభలు కూడా నిర్వహించాం. గుంతలు లేని రహదారులుగా రోడ్లను తయారు చేస్తున్నాం. వాడపల్లి, కాత్రేని కోన, భీమవరం, నల్లజర్ల, మేదునూరు, ముమ్మిడివరం, మొగల్తూరు, పాలకొల్లు, గంగాలకురవు అగ్రహారం, పుల్లేటి కుర్రు ప్రభల ద్వారా మన సంస్కృతి పరిఢవిల్లుతోంది. సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు? నీళ్లు వద్దు గొడవలే కావాలని కొందరు బయల్దేరారు. కొందరు రాయలసీమ ఎత్తిపోతల అంటూ వివాదాలు సష్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాకు గొడవలు కాదు తెలుగు జాతి ప్రయోజనాలు కావాలి. పోలవరం పూర్తి అయితే నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వాడుకునే అవకాశం ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఆచారం, సంప్రదాయం.. సంక్రాంతి

-మొదటిపేజీ తరువాయి

కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలను కాదని అన్నారు. మన మూలలను మనం మరిచిపోతే సంస్కతి దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి నుంచిం కోడిపందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి అనే మాటలు పోవాలని, శ్రమైక జీవన సౌందర్యానికి సంక్రాంతి వేదిక కావాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పిఠాపురం చాలా కీలకమైన శక్తి పీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఏ రోజు కూడా సినిమాల్లో నటించాలి, రాజకీయాల్లో పోటీ చేయాలని అనుకోలేదు. అలాగే పిఠాపురం నుంచి పోటీ చేస్తానని కలలో కూడా ఊహించలేదు. అంతా ఆ భగవంతుడి సంకల్పం అన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో

## అంతా భాగస్వామ్యం కావాలి..

-మొదటిపేజీ తరువాయి

ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపీ, ఐపీ, ఇతర సేవలు గతంతో పోలిస్తే 12శాతం పెరిగాయని చెప్పుకొచ్చారు. రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగామని వ్యాఖ్యానించారు. డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోందన్నారు. పారిశుద్ధ్యంలో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. బోధనాస్పత్రుల్లో అనుమతించిన బెడ్లు 500 వరకూ ఉంటున్నాయని వివరించారు. ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లోనూ మార్పులురావాల్సి ఉందని చెప్పుకొచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సి ఉందని తెలిపారు. ఆభా యాప్ ఐడీ జనరేట్ చేసేలా చూడాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

**క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు ఉండాలి..**

చాలాచోట్ల ఖీమీలు లేకపోవడం ప్రధాన అంశంగా కనిపిస్తోందని అన్నారు. సూపరింటెండెంట్‌లు, అడ్మినిస్ట్రేషన్ మధ్యలో సరైన కోఆర్డినేషన్ ఉండట్లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అనంతపురంలోని ఆస్పత్రుల్లో చాలా అంశాల్లో లోపాలు తన దృష్టికి వస్తుంటాయని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్ వెల్‌నెస్ వైపు ప్రభుత్వ వైద్యులు అందరూ ఆలోచించాలని కోరారు. ఆరు నెలలు సెకండరీ ఆస్పత్రుల్లో, ఆరు నెలలు బోధన ఆసుపత్రుల్లో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సొంతూళ్లలో పని చేయాలని చూసేవారు అటెండెన్స్ తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. కొత్త బోధనాస్పత్రులకు ఇంకా నిర్మాణమే మొదలవలేదని చెప్పుకొచ్చారు. ఎ×మీని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా చేయాలంటే రూ.1000 కోట్లు కావాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేదని.. ఇప్పుడు అన్నీ కావాలంటే కొంత సమయం పడుతుందని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలంటే ప్రధాన భూమిక డాక్టర్లదేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**ఆస్పత్రుల పరిస్థితి మారాల్సి ఉంది: సౌరభ్ గౌర్**

మూడు నెలల్లో ఆస్పత్రుల పరిస్థితి మారాల్సి ఉందని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సెక్రెటరీ సౌరభ్ గౌర్ సూచించారు. ఆరు నెలల్లో అత్యుత్తమ ఆస్పత్రులుగా మారాలని పేర్కొన్నారు. సంజీవనిలో పౌరులకు ఇచ్చే సేవలు తెలియాలని చెప్పుకొచ్చారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు లక్షకు పైగా రోగులు వస్తారని అన్నారు. ఆక్సిజన్ సప్లై, ఇతర సదుపాయాలు ప్రైవేటు సెక్టార్ నుంచి వినియోగిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ విషయంలోనూ ప్రైవేటు ఆస్పత్రులు పని చేస్తున్నాయని వివరించారు.

**ఉద్యోగులకు ప్రొమోషన్లు..**

ఏపీ వ్యాప్తంగా మొత్తం ఆస్పత్రుల్లో ఇప్పటి వరకూ.. 144శాతం ఔట్ పేషెంట్ సేవలు అందించామని చెప్పారు. ఈ నెలాఖరులోగా అన్ని రకాల స్థాయిల్లోని ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తామని చెప్పుకొచ్చారు. 140శాతం సర్జరీలు మన ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయని వివరించారు. పిల్లల డెలివరీలు అన్ని ఆస్పత్రుల్లో పెంచాల్సి ఉందని తెలిపారు. ఆభా యాప్ పూర్తి స్థాయిలో డౌన్‌లోడ్ అయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటి వరకూ 96 శాతం మంది ఆభా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని వెల్లడించారు. మరమ్మతులు చేయాల్సిన పరికరాలను వెంటనే చేయించాలని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, వీల్ ఛైర్లు, స్ట్రెచర్లు, పడకలు.. అన్నీ మారాలని సౌరభ్ గౌర్ సూచించారు.

## మైనింగ్ రంగంలో ప్రపంచ దేశాలపై ఆధారపడే

## పరిస్థితిని మారుద్దాం

-మొదటిపేజీ తరువాయి

రవీంద్ర పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ మైనింగ్ మంత్రుల కాన్ఫరెన్స్ రాష్ట్రీయ ఖానిజ్ చింతాన్ షివిర్ 2026లో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి వర్యులు జి.కిషన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో కొల్లు రవీంద్ర మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన సమయంలో, మైనింగ్ రంగం అనేక సవాళ్లు ఎదురయ్యాయి. గనుల శాఖ సామరా–ధ్యన్ని పెంచడంతో పాటుగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూనే ఆదాయం పెందచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. 202526 ఆర్థిక సంవత్సరంలో 41 ప్రధాన ఖనిజ బ్లాకులకులను జారీ చేశాం. 10 ప్రధాన ఖనిజ బ్లాకులను విజయవంతంగా వేలం నిర్వహించాం. 2015 తర్వాత ఒక ఆర్థిక సంవత్సరంలో ఇంత మొత్తంలో వేలం నిర్వహించడం ఇదే. ఏప్రిల్ 2025లో 'ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ పాలసీ'ని తీసుకొచ్చాం. ఇందులో భాగంగా.. వేలం మరియు దరఖాస్తు విధానం ఒకేసారి అమలు చేయడం, ప్రీమియం చెల్లింపులకు వాయిదా పద్ధతి, లీజు కాలపరిమితి పెంపు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పెనాల్టీ కేసుల కోసం 'వన్‌టైమ్ సెటిల్మెంట్' విధానం, ఆన్ లైన్ ద్వారా లీజు ప్రక్రియ మొత్తం నిర్వహించడం, వ్యర్థ పదార్థాల పునర్వినియోగానికి ప్రోత్సాహకాలు అందించడం వంటి సంస్కరణలు తీసుకొచ్చాం. రాష్ట్ర స్థూల విలువ జోడింపులో మైనింగ్ రంగం వాటా 1.83 శాతం నుండి 2.41 శాతానికి పెరిగింది. ఇది ఖనిజ అభివద్ధిలో ప్రభుత్వ పారదర్శకమైన విధానాలకు నిలువుటద్దం. ఈ నేపథ్యంలో, మైనింగ్ రంగంలో జాతీయ ప్రాధాన్యతలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది. 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్' రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎలక్ట్రానిక్స్ మరియు రక్షణ రంగాలకు అవసరమైన ఖనిజాలపై భారతదేశం దష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతర్జాతీయంగా క్రిటికల్ మినరల్స్ సరఫరాలో ప్రస్తుతం చైనా అగ్రస్థానంలో ఉంది. అందువలన మన దేశంలో ఉన్న అపారమైన ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశీయంగా మైనింగ్ నిర్వహణ, ప్రాసెసింగ్ మరియు విలువ జోడింపు ప్రక్రియలపై దష్టి పెట్టడం అత్యంత అవసరం అని అన్నారు.

## ఖేలో ఇండియా జాతీయ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక



**బుట్టాయగూడెం జనవరి 9(ప్రజాజ్యోతి):**-కాకినాడలో 2026 జనవరి 8వతేదీన జరిగిన ఖేలో ఇండియా-2026 రాష్ట్ర పోటీలలో బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. మనేంద్ర రావు తెలియజేసారు. శుక్రవారం బుట్టాయగూడెం లో కళాశాల ప్రిన్సిపాల్ మనేంద్రరావు మాట్లాడుతూ కళాశాలలో బి ఏ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బల్లవరపు రాహుల్ వెయిట్ లిఫ్టింగ్ కు, బి.ఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి గుజ్జు ఉదయ్ కిరణ్ లాంగ్ జంప్ కు, బిస్సి మొదటి సం. రం చదువుతున్న విద్యార్థులు కోర్రి అలేఖ్య హర్డిల్స్ కి, వెట్టి అమృత షార్ట్ పుట్ కు ఎంపిక అయినట్లు చెప్పారు. ఎంపిక అయిన విద్యార్థులు ఫిబ్రవరి లో జరగబోయే జాతీయ క్రీడల్లో రాష్ట్రం తరుపున ఆడతారని అన్నారు.జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా సాకే అక్కులన్న, సీనియర్ అధ్యాపకులు మర్రి వెంకటేశ్వర రావు, స్పోర్ట్స్ ఇంచార్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం తథ్యం

: బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం



**డోన్ ప్రజా జ్యోతి** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా మాజీ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలతో పాటు ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో తగిన తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల మధ్యే ఉండి పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, రైతులు, కార్మికుల పక్షనే నిలిచిందని, ప్రజా సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తోందని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే రానున్న అన్ని ఎన్నికల్లో విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు , ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి , జడ్పిటిసి రాజకుమార్ , డోన్ మండల వైసీపీ అధ్యక్షుడు సోమేశ్ యాదవ్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు , పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతి సి.ఎం. చంద్రబాబుతోనే సాధ్యం



**జనవరి 09 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** వైసిపి హాయంలో వేధింపులతో మృతి చెందిన దళిత డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని ఆదుకునేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేబినెట్ లో చర్చించి ఆయన కుమారుడికి డిప్యూటీ తహశీ ల్దార్ హెూదాలో ఉద్యోగం ఇవ్వడం హర్షనీయమని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. ఆయన శు క్రవారం టిడిపి ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని తో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. జగన్ హాయంలో డాక్టర్ సుధాకర్ మొదలుకొని వెంకాయమ్మ వరకు దళితులపై దాడులే దాడులు జరిగాయన్నారు. ప్రతిపక్షంలో కూడా పొదిలి పట్టణంలో జగన్ పర్యటనలో తన కాన్వాయ్ కింద సింగయ్య అనే దళితుడి మృతికి కారణమయ్యారని ఆవేదన చెందారు. డాక్టర్ సుధాకర్ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో కూటమి ప్రభుత్వానికి దళిత గిరిజనుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని పేర్కొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు తోనే దళిత,గిరిజనుల అభివృద్ధి సంక్షమం సాధ్యమని స్పష్టం చేశారు. గత వారం రోజుల క్రితం సీఎం చంద్రబాబు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందిన లబ్ధిదారులకు వడ్డీ మినహాయింపు ఇచ్చి ఊరట కలిగించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దళిత గిరిజనులు చంద్రబాబుకు రుణపడి ఉంటారని తెలిపారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవెలేరుపాడు మండల బీజేపీ పార్టీ నాయకులు



**వేలేరుపాడు: 09 జనవరివేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** గురువారం రోజున ఎమ్మెల్యే చిర్రి, బాలరాజు జన్మదిన వేడుకలు కొయ్యలగూడెం మార్కెట్ యార్డు ప్రాంగణం లో కూటమి నాయకులు, కార్య కర్తలు, అధికారులు, అభిమానుల నడుము అత్యంత వైభవం గా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేలేరుపాడు బీజేపీ పార్టీ నుండి మండల అధ్యక్షలు ఓలేటి. బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి,బీజేపీ నాయకులు కృష్ణా రెడ్డి బీజేపీ కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి చిత్ర పటమును అందజేయటం జరిగింది.

# ముందస్తుగా సంక్రాంతి సంబరాల వేడుకలు



**దొర్నిపాడు ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 09 :** ఈ నెల 10 వ తేది నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి సంబరాలను దొర్నిపాడు లోని శ్రీ వాణి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్ లో కరస్పాండెంట్ జె డి గిరి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా విచ్చేసి ఉపాధ్యాయులతో విద్యార్థి బృందంతో ముందస్తు సంక్రాంతి సంబరాలను ప్రారంభం చేశారు. విద్యార్థులకు సంక్రాంతి పండగ విశిష్టతను అవగాహనను తెలిపేందుకు భోగి మంటలు రంగురంగుల ముగ్గులు హరిదాసు వేషాలు పతంగులను ఎగిరివేయడం కోడిపందాల పండగ వస్త్రాదరణతో సాంస్కృతి కార్యక్రమముతో భోగి సంక్రాంతి కనుమ పండగ కార్యక్రమాలు జరిపి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటే తెలుగువారి సంప్రదాయాలకు సరదాలకు స్ఫూర్తిదాయకం పల్లె ప్రజలకు సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను కలిగి చాలా ఇష్టమైన పండగ రైతు పండించే ధనలక్ష్మ ఇంటికి వచ్చే తరణం సంక్రాంతి పండగ ఇంటి ముంగిట్లో రకరకాల రంగుల ముగ్గులతో ఆవు పేడతో గొబ్బెమ్మలతో సంక్రాంతి పండగ ప్రత్యేకమైన సందడి సంక్రాంతి పండగ సకల శుభాలకు క్రాంతి భోగి మంటలు, హరి లో రంగ హరి అంటూ హరి నామ స్మరణ చేస్తూ హరిదా సుల సందడి అయ్యకు దండం పెట్టు అమ్మకు దండం పెట్టు డు, బసవన్న అంటూ గంగిరెద్దుల సందడి గాలిపటాలు ఎగురువే యడం కర్ర సామ్ విన్యాసాలు పిల్లలకు భోగి పండ్ల విశేషము బొమ్మల కొలువు కొత్త బట్టల సంప్రదా యమైన దుస్తులు ధరించడం పిండివంటలు ఆరగించడం కనుమ రోజున పశువులను పూజించడం మన తెలుగువారి సాంస్కృతిక సంప్రదాయ ఆచార వ్యవహారాలకు స్ఫూర్తి దాయకం సూర్యుడు మకర రాశిలోకి రావడం దక్షణాయ కాలం నుండి ఉత్తరాయణ కాలం రావడం పండగ యొక్క విశిష్టత విద్య ఉపాధ్యాయ వాణిజ్య రంగంలో పట్టణాలలో రాణిస్తూ మూడు రోజులు పల్లె ప్రాంతానికి బంధువులతో మిత్రులతో గడపడం పండగ యొక్క విశేషం అని వివరించారు.

# పి పి పి విధానంలో వైద్య విద్యను ప్రైవేటికరిస్తే ఊరుకోం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు :అక్కినేని వనజా

### రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఎక్కడ



**ఏలూరు: 09 జనవరిఏలూరు: ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివ రామ్) :** రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరించే విధంగా పి పి పి విధానం లో వైద్య కళాశాల లను ప్రైవేటీకరణ చేసే ఉత్తర్వుల కాపీలను మరియు వికసిత్ భారత్ జి రాం జి కాపీలను భోగి మంటలలో వేసి తగలబెట్టి నిరసన తెలపాలని సిపిఐ కార్యకర్తలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా సిపిఐ ఇన్చార్జి అక్కినేని వనజ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ విస్తృత సమావేశం బాడిశ రాము అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అక్కినేని వనజ మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలలో పేద ప్రజలకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పి, ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదని ఆమె పేర్కొన్నారు. నిరుద్యోగులకు సంబంధించి ఉపాధి కల్పిస్తామని, ఉపాధి కల్పించని పక్షంలో ప్రతి నిరుద్యోగికి నెలకి మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందో..? అర్థం కావట్లేదని ఆమె రాష్ట్ర ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. ప్రతి ఏడాది జనవరి మాసంలో సిపిఐ సభ్యులు తమ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవాలని, కొత్త సభ్యులను, కొత్త శాఖలను ఏర్పాటు చేయుటకు పార్టీ నాయకత్వం కృషి చేయాలని ఆమె కోరారు. పట్టణాలలో, గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై కార్యాచరణను చేపట్టాలని జిల్లా కార్యవర్గ సభ్యులకు మరియు మండల కార్యదర్శులకు వనజ ఆదేశించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాలు కార్యక్రమం జిల్లాలో అన్ని మండలాలలో, పట్టణాలలో ఘనంగా జరిగాయని తెలిపారు. గత కార్యవర్గ సమావేశం నుండి నేటి వరకు జిల్లాలో పార్టీ నిర్వహించిన కార్యకలాపాల రిపోర్టును చైతన్య వివరించారు. ఈనెల 18న ఖమ్మంలో జరుగుతున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాలు ముగింపు సభకు జిల్లా నుండి 3000 మంది వెళ్లాలని సమావేశం నిర్ణయించింది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కారం ధారయ్య, ఉప్పులూరి హేమ శంకర్, నిమ్మగడ్డ నరసింహ, జేవి రమణ రాజు, తొర్లపాటి బాబు, రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిపిఐ నాయకులు టీవీఎస్ రాజు, బి.ఎన్.సాగర్, గోలిమే బాల యేసు పాల్గొన్నారు.

## కూనవరం పీహెచ్‌సీ సమస్యలపై ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి వినతి

తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ



**కూనవరం,జనవరి 09 (ప్రజా జ్యోతి) :** చింతూరు నిమ్మల గూడెంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే మిరి యాల శిరీష దేవి కి కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెల కొన్న సమస్యలను లిఖితపూర్వ కంగా కూనవరం గ్రామ శాఖ తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు ఎచ్చు రవి తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కూనవరం పీహె చ్‌సీలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ముఖ్యంగా వెంటనే ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమించి హాస్పిటల్‌ను 24 గంటలు నడిపించాల్సిన అవసరం ఉందని వినతి చేశారు.అలాగే హాస్పిటల్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, పరిసర ప్రాంతాల్లో నైట్ వాచ్‌మన్‌ను నియమించాలని కోరారు.ప్రస్తుతం హాస్పిటల్‌లో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉన్నప్పటికీ తగిన సిబ్బంది లేకపోవడం వల్ల సేవలు సక్రమంగా అందడం లేదని, అందువల్ల తక్షణమే స్టాఫ్‌ను పెంచాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే శిరీష దేవి, సమస్యలను పరిశీలించి తక్షణమే అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూనవరం గ్రామ శాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎచ్చు రవి పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న ఎస్సై కొండారెడ్డి

**పోరుమామిళ్ల జనవరి 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ =.ఎ. కొండా రెడ్డి గారికి రాబడిన సమాచారం మేరకు తన సిబ్బంది తోటి 08.01.2026 సాయంత్రం పోరుమామిళ్ల మండలం రామేశ్వరం గ్రామానికి తూర్పు వైపున గల కంపచెట్ల వద్ద కోడి పందెం ఆడుతున్న 10 మంది జూదగాళ్లను పట్టుకొని (ఇంకా కొంతమంది పారిపోయినారు) వారి వద్ద నుండి =ం.1,290/- నగదు మరియు మూడు కోడి పుంజులను, నాలుగు ద్విచక్ర వాహనాలను మరియు ఒక గూడ్స్ లగేజ్ ఆటోను స్వాధీన పరుచుకొని వారి పై పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ =.ఎ. కొండా రెడ్డి గారు కేసు నమోదు చేయడమైనది.

## పి డి ఎస్ యు విద్యార్థి సంఘంలో 50 మంది చేరిక

శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడుదాం:పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్





**గుంతకల్లు జనవరి 9 (ప్రజా జ్యోతి):** అమరవీరుల స్ఫూర్తి తో శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం గుంతకల్లు పట్టణం లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో పి డి ఎస్ యూ డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సురేష్, రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ పీ డీ ఎస్ యూ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరే క విధానాలకు దేశవ్యాప్తంగా 52 సంవత్సరాలుగా పీ డీ ఎస్ యూ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఉస్మాని యా యూనివర్సిటీలో పీ డీ ఎస్ యూ ఏర్పడిందని అన్నారు. జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి లాంటి విద్యార్థుల అమరవీరు లు అయ్యారని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా కాసాయికరణ, ప్రైవేటీకరణ చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పుతుందని అన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థల యజమాన్యం క్యాబి నెట్ మంత్రులుగా ఎమ్మెల్యేలు గా ఉన్నారని అన్నారు. వాళ్లకు తొత్తుగా మారి విద్య ప్రైవేటీ కరణ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యను నాశనం చేస్తున్నారని అన్నారు. మెడిక ల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని, పి పి పి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, ఐ ఎఫ్ టి యూ పట్టణ కార్యదర్శి రామదాసు భాష మొదలైన వారు పాల్గొన్నారు.నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా అఖిల్, ప్రధాన కార్యదర్శిగా వినోద్, ఉపాధ్యక్షులుగా మధు, సహాయ కార్యదర్శిగా భరత్, కోశాధికారిగా రోహిత్ తోపాటు 18 మంది సభ్యుల తో నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది.

# పోలవరం నిర్వాసితులకు న్యాయం చేస్తాం





## ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్ ఐఏఎస్

**కూనవరం,జనవరి 09 (ప్రజాజ్యోతి):** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్ ఐఏఎస్ ని కూనవరం మండలం టీడీపీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీరాముల వారి ప్రసాదం, శాలువా, రాముల వారి మోమెంటోను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ భేటీలో కూనవరం మండలం టీడీపీ అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు, కార్యనిర్వహణ కార్యదర్శి మడకం చిన్ని పాల్గొన్నారు.కూనవరం మండలం శబరి కొత్తగూడెంలో నివసిస్తున్న 16 కుటుంబాలను పోలవరం స్ట్రక్చర్ వాల్యువేషన్ ,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో చేర్చాలని టీడీపీ నాయకులు కోరారు.దీనికి వెంటనే స్పందించిన అభిషేక్ ఐఏఎస్, ఆయా కుటుంబాలపై ఎంక్వయిరీ చేయించి అర్హత ఉంటే తప్పకుండా చేర్చుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ, 2022 గోదావరి వరదల సమయంలో గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కూనవరం మండలంలో పర్యటించి, కాంటూర్ 41.15కు సంబంధం లేకుండా 45.70 పరిధిలో ఉన్న గ్రామాలను ఒకే కాంటూర్ పరిధిలోకి తీసుకువస్తామని ప్రకటించారని వివరించారు.ఈ అంశాన్ని అభిషేక్ ఐఏఎస్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.41.15 ఫేజ్-1, 45.70 ఫేజ్-2 సర్వే అడ్మినిస్ట్రేటర్ అభిషేక్ ఐఏఎస్ మాట్లాడుతూ, 2027 నాటికి పోలవరం స్ట్రక్చర్ ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులందరికీ అర్హత ఆధారంగా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.41.15 కాంటూర్‌ను ఫేజ్-1గా, 45.70 కాంటూర్‌ను ఫేజ్-2గా తీసుకుని సర్వే నిర్వహిస్తామని తెలిపారు.కూనవరం మండలం వెంకటయపాలెం,నం ^సింగపేట గ్రామాలను ముందుగా ఎంక్వయిరీ చేసి రెండో ఫేజ్‌లో చేర్చుతామని,అలాగే 45.70 పరిధిలో ఉన్న 33 గ్రామాలపై వచ్చే జనవరి లోపు సర్వే పూర్తి చేసి, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపు అర్హులైన ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల సందడి.





## రంగవల్లుల సంప్రదాయాన్ని కాపాడుకోవాలి.

## మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు.


**పాలకొల్లు.ప్రజాజ్యోతి.రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 9. :** పాలకొల్లు పట్టణం గురువారం సంక్రాంతి సంబరాల ప్రారంభం తో కళకళలాడింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ స్థాయిలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి.స్థానిక శ్రీనివాస డీలక్స్ థియేటర్ రోడ్డులో జరిగిన ఈ పోటీల్లో పట్టణంలోని అన్ని వార్డుల నుంచి మహిళలు, యువతులు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సంబరాలను ప్రతిబింబించేలా రంగురంగుల ముగ్గులతో రోడ్డు పొడవునా సంక్రాంతి పండుగ వాతావరణం కనులకు కట్టినట్టు కనిపించింది. పోటీల ప్రారంభం లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పాల్గొని మహిళలను ఉత్సాహపరిచారు. పోటీలలో పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దుతున్నవారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారిని ఉత్సాహపరిచారు. సంక్రాంతి రంగవల్లుల సంప్రదాయం ను ఈ తరం వారికి తెలిసేలా కాపాడుకోవాల్సిన అవసరాన్ని మంత్రి రామానాయుడు గుర్తు చేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు పెట్టిన ప్రతి ముగ్గులోనూ సంప్రదాయం, సృజనాత్మకత, కళాత్మకత ఉట్టిపడేలా ఉండి సంక్రాంతి శోభను సంతరించుకోవటంతో అక్కడికి వచ్చిన మహిళలు కూటమి నాయకులు, సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు ప్రత్యేక బహుమతులు అందించనుండగా, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారుంక్రాంతి పండుగకు అద్దం పట్టేలా నిర్వహించిన ఈ కార్యక్రమం పాలకొల్లు పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మద్యం'పై కవిత

రచన: 'ఉత్తమ కవి' కాకునూరు కృష్ణార్జునరావు

**కూనవరం,జనవరి 09, ప్రజాజ్యోతి:**

త్రాగకురా మద్యం.. త్రాగకురా మద్యం..
త్రాగితే మధ్యలోనే నీ మరణం తథ్యం.
త్రాగినోడు బతుకు ఎన్నడు చక్కగా లేదు ..ఇది సత్యం.
ఎందరో.. ఆడపడుచుల తాళిబొట్టులనుతెంచుతుంది
ఈ మద్యం
కుటుంబాలను బజారుకీడుస్తుంది.... ఈ మద్యం.
సంస్కార హీనులను చేస్తుంది.. ఈ మద్యం.
రక్తసంబంధీకులను దూరం చేస్తుంది...
ఈ మద్యం.
ఈ లోకం ముందు నిన్ను నేరస్తునిగా నిలబెడుతుంది... ఈ మద్యం.
ఏడాదికి లక్షల మంది ఉసురుతీస్తుంది.. ఈ మద్యం
ఎన్నడు నాశనమవుతుందో...
ఈ మద్యం .
ఎన్నడు ఆగుతుందో.. మరణవాయిద్యం.
మత్తులో గమ్మత్తు ఉన్నదని.. ఆ గమ్మత్తు కోసం మద్యంకి బానిసై..
మరణశయ్య ఎక్కుతున్నారు.
తనను నమ్ముకున్న కుటుంబాన్ని దిక్కు లేకుండా చేస్తున్నారు.
నేటి యువత గంజాయి, ధూమపానానికి వ్యసన పరులై అకృత్యాలకు పాల్పడుతున్నారు.
నీవు మద్యం చుక్కలు తాగుతుంటే.. అవి నీ రక్తం చుక్కలు తాగుతున్నాయని గ్రహించలేకపోతున్నావు.
నీ తల్లి రక్త మాంసాలను పాలుగా మార్చి.. నీ ఆకలి తీర్చి..నీ శరీరాన్ని పెంచితే...
నీవు రంగుల సీసాలలో విషపు చుక్కలు తాగి...నీ తల్లికి గర్భశోకాన్ని మిగిల్చుతున్నావు...
అందుకే మనమంతా 'మాదక ద్రవ్యాల' రహిత దేశానికై పోరాడుదాం...
మన భావి తరాలకు మంచి భవిష్యత్తును అందిద్దాం...



# నాడు వసంత వెంట...నేడు వసంత వెంటనే నిలబడి మసీదు అభివృద్ధికి షేక్ మీరావళి చేస్తున్న సేవలు అభినందనీయం..!"



## పలువురు ముస్లిం సోదరుల అభిప్రాయం..!!

**జి.కొండూరు:(జనవరి 09,ప్రజా జ్యోతి బ్యూరో బి. నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరులో ని తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మీరావళి 2019 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో.. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెంట నిలబడి....ఆనాడు ఎమ్మెల్యే వసంత గెలుపు కోసం గ్రామంలోను....మండలంలోను ముస్లిం సోదరులను ఐక్యత పరిచి షేక్ మీరావళి మసీదు ప్రెసిడెంట్ గా ఎంతో కృషి చేశాడని చెప్పవచ్చు. అలాగే తర్వాత మారిన రాజకీయ పరిస్థితులు రీత్యా....ఎమ్మెల్యే వసంత తెలుగుదేశం పార్టీ లోకి రావడంతో... వెంటనే తాను కూడా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని ఎమ్మెల్యే వసంత గెలుపు కోసం ఎంతో కృషి చేశాడని అనడంలో అతియోశక్తి కాదు...!!జి.కొండూరులో ని మసీదు గతంలో ఎలాంటి అభివృద్ధి నోచక ఉన్న సమయంలో శాసనసభ్యులు వసంతను మసీదుకు రప్పించి తన ముస్లిం సోదరులతో....సాదర స్వాగతం పలికారు.ఆ సమయంలో ఎమ్మెల్యే వసంత మసీదు అభివృద్ధి కోసం ఒక లక్ష రూపాయలు సొంత ఖర్చులు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆర్థిక చేయుట అందించడం శుభ పరిణామం...!!అలాగే షేక్ మీరావళీ గత 11 సంవత్సరాలుగా మసీదుకు ప్రెసిడెంట్ గా బాధ్యత లు నిర్వహిస్తూనే.... మసీదు అభివృద్ధి కోసం మసీదు నూతన నిర్మాణం కోసం,తనతో పాటు తన తోటి ముస్లిం సోదరుల విరాళాలతో అలాగే పలువురు దాతల సహకారంతో....15 లక్షల వ్యయంతో మసీదు నిర్మాణం కు షేక్ మీరావళి ఎంతో కృషి చేశాడని ,అలాగే జి.కొండూరులోని బరెల గ్రౌండ్ ప్రహరీ నిర్మాణం కు ప్రభుత్వం ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయలను మంజూరు చేయించడమే కాకుండా,తన ముస్లిం సోదర ఆర్థిక సహకారంతో 7 లక్షల ఖర్చుతో స్మశాన వాటిక ప్రహరీ గోడను నిర్మించడం శుభ పరిణామం అని జి.కొండూరులో పలువురు ముస్లిం సోదరులు అభిప్రాయపడుతున్నారు.అలాగే మీరావళి మసీదు ప్రెసిడెంట్ గా బక్రీద్....రంజాన్ పండుగ సందర్భంగా మసీదు నాయకులు,ముస్లిం సోదరులకు విస్తార్ విందులు ఏర్పాటు చేస్తూ ఉండడమే కాకుండా, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ షేక్ మీరావళి ముస్లిం సోదరుల్లో,ప్రజల్లో మంచి ఆదరణ పొందారని చెప్పవచ్చు. సేవాగుణం కలిగిన షేక్ మీరావళి కి రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ తరుపున కో- ఆప్షన్ సభ్యునిగా ఎంపిక చేస్తే,ఇటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అలాగే ముస్లిం సోదరుల సంక్షమ అభివృద్ధికి షేక్ మీరావళి ఎంతో కృషి చేస్తాడని పలువురు ముస్లిం సోదరులు బహిర్గతంగానే చెబుతుండడం విశేషం...!!! ఏది -ఏమైనా షేక్ మీరావళి కో -ఆప్షన్ సభ్యుని పదవి రావాలని ఆశిద్దాం...!!!!

# పొల్లూరులో ముమ్మరంగా 'ఫ్రైడే - డ్రై డే' కార్యక్రమం నిర్వహణ

## ఇంటింటికీ తిరిగి ఆరోగ్య సర్వే చేసిన వైద్య బృందం



**మోతుగూడెం,జనవరి 09 ప్రజాజ్యోతి:** పొల్లూరు గ్రామంలో శుక్రవారం 'ఫ్రైడే - డ్రై డే' కార్యక్రమాన్ని మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ముమ్మరంగా నిర్వహించారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగింది.క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా వైద్య బృందం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించింది.కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఎవరికైనా జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు ఉన్నాయా అని ఆరా తీశారు. నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అభిజ్ఞ మాట్లాడుతూ..వర్షాకాలం, శీతాకాలం దృష్ట్యా దోమల వల్ల వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్వల్ప అనారోగ్యంతో ఉన్న వారికి అక్కడికక్కడే వైద్య సలహాలు, సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉత్తర, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ,ఆశా వర్కర్ అనుష మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.తమ కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

# రొళ్ళలో కొత్త ఎస్ఐ గౌతమికి జనసేన శుభాకాంక్షలు

## శాలువా, పూలమాలలతో ఎస్ఐకి స్వాగతం



**మడకశిర ఇంచార్జ్, (ప్రజాజ్యోతి) జనవరి 9:** రొళ్ళ: మండలంలో పోలీస్ స్టేషన్‌లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ గౌతమికి జనసేన పార్టీ నాయకులు శుక్రవారం హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. మడకశిర నియోజకవర్గ జనసేన సమన్వయకర్త టి. రంగస్వామి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గురుమూర్తి స్వామి, మండల ఉపాధ్యక్షులు గోపి, రమేష్, బిజి హళ్ళి ఫీల్డ్ అసిస్టెంట్ ఉదయ్ తదితరులు ఎస్ఐని కలిసి పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎస్ఐ గౌతమి కృషి చేయాలని ఆకాంక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆమెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా నూతన ఎస్ఐ పనిచేయాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**చింతూరు, జనవరి 09: ప్రజాజ్యోతి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నుండి శుక్రవారం వరకు ముం దస్తు సంక్రాతి సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు, నృత్య ప్రదర్శన, సాంప్రదాయ అలంకరణ పోటీలు, పాటల పోటీలు,100మీ,400మీ పరుగు పందెం, ఖో -ఖో, కబడ్డీ ,వాలీబాల్, త్రో బాల్ పోటీలు నిర్వహించి,గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.సంప్రదాయ వంటకాల ఫుడ్ స్టాల్స్ ను విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేశారు.అనంతరం కళాశాల ఆవరణంలో భోగి మంటలు వేసి సంక్రాంతి పాటలు పాడుతూ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ జి హారతి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్ శేఖర్, అధ్యాపకులు జి. వెంకట్రావు, డా.వై పద్మ, డా.కె.శకుంతల,ఎస్. అప్పనమ్మ, కె.శైలజ,ఎమ్.నాగమోహన్,జి. సాయికుమార్,ఆర్ మౌనిక,బి. శ్రీనివాసరావు,ఎన్.ఆనంద్,కె ఎల్. లక్ష్మ ప్రసన్న,ఆర్. కిరణ్మయి,కె. కీర్తి, ఎన్. వి. వి. ఎస్ మూర్తి, సంగం నాయుడు మరియు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన శిరివెళ్ళ నూతన ఎస్సై



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 09 :** సిరివెళ్ల మండల స్టేషన్ కు నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ మధు సుదన్ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛానందించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతన ఎస్సై మధు సుదన్ కు అభినందనలు తెలియజేస్తూ, సిరివెళ్ల మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలి అని, ప్రజలందరితో ఫ్రెండ్లీ పోలీస్ గా మెలగాలని ప్రజల సమస్యలన్నీ తీర్చాలని తెలియజేశారు.

# ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు అగళి పాఠశాల సందర్శన

### సెలవుల్లో జాగ్రత్తలపై హెచ్చరిక



**మడకశిర ఇంచార్జ్, (ప్రజాజ్యోతి) జనవరి 9 :** అగళి: మండలంలోని ఎంపీపీ మోడల్ ప్రైమరీ పాఠశాలఅబశ్రీశ్రీను శుక్రవారం రోజున మండల విద్యాధికారి (ఎంఈఓ) చంద్రశేఖర్ నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థులకు మిగిలిన కోడిగుడ్లను పంపిణీ చేశారు.విద్యార్థులతో మాట్లాడిన ఎంఈఓ, సెలవుల్లో బావులు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే హోంవర్క్‌ను తప్పనిసరిగా పూర్తి చేయాలని, చదువుపై ఆసక్తి పెంచుకోవాలని ప్రోత్సహించారు.ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల హాజరు, శుభ్రత, మరియు విద్యా కార్యక్రమాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

# మాతృ మరణాల నివారణకు నీలకంఠాపురంలో వైద్య శిబిరం

### నీలకంఠాపురం పి.హెచ్.సిలో 45 మంది గర్భిణీలకు వైద్య సేవలు



**మడకశిర ఇంచార్జ్, (ప్రజా జ్యోతి) జనవరి 9 :** మాతృ మరణాలను తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పెనుగొండ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మంజువాణి హాజరై వైద్య సేవలను పర్యవేక్షించారు.ఈ శిబిరంలో సుమారు నలభై ఐదు మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రతి నెల తొమ్మిదవ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమాన్ని గర్భిణీలు తప్పకుండా వినియోగించుకోవాలని డాక్టర్ మంజువాణి సూచించారు. ప్రసవ సమయంలో ఎదురయ్యే ముప్పులను ముందుగానే గుర్తించి, సురక్షిత ప్రసవం జరిగేలా చేయడమే ఈ పథకం ఉద్దేశమని ఆమె వివరించారు.పరీక్షలకు వచ్చిన గర్భిణీ స్త్రీలందరికీ ఆరోగ్య కేంద్రం వద్దే ఉచిత భోజన వసతి కల్పించబడింది. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ భార్గవి, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# గౌ " మున్సిపల్ కమిషనర్ టి.టి రత్న కుమార్ గారు ఆధ్వర్యంలో మన ఇల్లు - మన సంక్రాంతి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది



**ప్రజాజ్యోతిన్యూస్, సాలూరు సాలూరు పురపాలక సంఘం :** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌ " గుమ్మడి సంధ్యారాణి గారు మహిళా శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ మంత్రివర్యులు విచ్చేసి పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భోగి మంటలను వెలిగించి ప్రజలందరికీ భోగ,భాగ్యాలు కలగాలని ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ.. భోగి,సంక్రాంతి మరియు కనుము పండుగల యొక్క విశిష్టతను తెలుపుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా పేద ప్రజలకు టిడ్కో ఇల్లులను పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలతో ప్రజలకు అందజేస్తామని తెలియజేసియున్నారు. మన ఇల్లు-మన సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా సాలూరు పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్ మరియు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి ఈ పోటీల్లో విజేతు లైన వారికి మంత్రివర్యులు చేతుల మీదగా బహుమతులను అందజేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మరో గారు, టిడ్కో ఇళ్లు (డి.ఈ ) గారు,ఎంపీడీఓ గారు, మున్సిపల్ ఐ.జు ప్రసాద్ రావు గారు, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ గారు, పట్టణ సి.ఐ అప్పలనాయుడు గారు, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పట్టణ టి.డి.పి నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఉత్తమ కార్యకర్తల ప్రశంస పత్రాలను అందజేసిన : కోట్ల సూర్య






**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించిన సుపరి పాల న తొలి అడుగు కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అభినందించారు. డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చురుకుగా సేవలందించిన కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లడం పార్టీ నాయకుల మరియు కార్యకర్తల ప్రధాన బాధ్యత అని తెలిపారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉత్తమ కార్యకర్తలు గా గుర్తించి ప్రశంస పత్రం అవార్డు గ్రహీత12వ వార్డు ఆటో బాషా, 14వ వార్డు అశోక్ కుమార్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నందుకు సంతోషంగా ఉం దన్నారు. కోట్ల కుటుం బాన్ని నమ్ముకున్నందుకు ఉత్తమ కా ర్యకర్తలు గా ప్రశంసా పత్రం రావడంతో మా పై మరింత బాధ్యత పెరిగిందని ఆటో బా షా, అశోక్ కుమార్ తెలియజే శారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు కి మరియు నారా లోకేష్ కి అలాగే మాజీ ఎమ్మెల్యే సు జాతమ్మ కి మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్, రాఘవేంద్ర రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.

# సమస్యలకు పరిష్కారమే ప్రజదర్బారు లక్ష్యం..

### ఎమ్మెల్యే వసంత..!!



**జి.కొండూరు:(జనవరి 09,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కొండపల్లి మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా శుక్రవారం ప్రజదర్బారు కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ...ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ప్రజదర్బారు నిర్వహణ ప్రజాస్వామ్య పాలనకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా వారంలో ఒక రోజు ఒక్కో ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు జవాబుదారీత ్నంతో వ్యవహరించి, అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. ఒకవేళ వారి సమస్య పరిష్కారం కాకపోతే దానికి గల కారణాలు కూడా వారికి తెలియజేయా లని అన్నారు. అలాగే ఇళ్లస్థలాలకు సంభందించి ఇప్పటికే కొండపల్లి మున్సిపాలిటీలో చాలామందికి ఇళ్లస్థలాలను పంపిణీ చేశామని, ఇంకా అర్హత కల వారు ఉంటే, సమగ్రంగా విచారించి, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ సందర్భంగా నే మొత్తం 241 మంది అర్జీలు సమర్పించారు.వీటిలో ఇళ్లస్థలాలు, ఇళ్లపట్టాలను ఇవ్వాలని, రహదారులను అభివృద్ధి చేయాలని, కొండపల్లి మున్సిపాలిటీలో మార్కెట్ సెంటర్లో మరుగుదొడ్ల నిర్మాణం కొరకు, హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు, కొండపల్లి జిల్లా పరిషత్ బాలురు పాఠశాల అభివృద్ధి కొరకు, ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయుట గురించి, ఎన్టిటిపిఎస్ కాలుష్య నివారణ కొరకు, కిల్లా డ్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి, పైపు లైన్ల ఏర్పాటు నీటి కుళాయిలు, వీధిదీపాల ఏర్పాటు డ్రైనేజీ సమస్యలు పరిష్కారం కోసం, పోలీసు శాఖకు సంబంధించి ఇంకా పలు సమస్యల గురించి ప్రజలు వినతులు సమర్పించారు.అలాగే సొసైటీ ఉద్యోగులు కూడా వారి సమస్యలను పరిష్కరించాలని, తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ లోని కాకతీయ-అపోలో విద్యా సంస్థల 40వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత..!!



**నందిగామ/జి.కొండూరు:(జనవరి 09,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గ శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ అలాగే నందిగామ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి తదితర ప్రముఖులతో పాటు నందిగామలో ప్రసిద్ధి గాంచిన కాకతీయ-అపోలో విద్యా సంస్థల 40వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ..... విద్యార్థులకు,విద్యతో పాటు సంస్కారం, నైతిక విలువలు ముఖ్యమన్నారు. వీటితో పాటు సృజనాత్మకతో కూడిన విద్య వారి ఉజ్వల భవితకు బాటలు వేస్తోందన్నారు. విద్యార్థులకు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యాబోధన చేస్తూ 40వ వార్షికోత్సవం జరుపుకుంటున్న కాకతీయ-అపోలో విద్యా సంస్థల యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత...!!



**ఇబ్రహీంపట్నం/జి.కొండూరు:(జనవరి 09,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత ఇబ్రహీంపట్నం మండలం కాచవరం గ్రామంలో రూ.15 లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.... మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెపండుగ 2.0 పనులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇటు సంక్షమంతో పాటు అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు పాలన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 09 :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సమక్షంలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు 150 కు పైగా అర్జీలు ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా ఉండడానికి ఇల్లు, వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్ పెంపు, రెవెన్యూ సమస్యలు, సీసీ రోడ్లు డ్రైనేజ్ వంటి సమస్యలు ఎన్నో తన దృష్టికి రావడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ప్రజలు ఇచ్చిన అర్జీలకు సంబంధించిన అధికారులతో అక్కడే మాట్లాడి సమస్యలన్నీ త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించడం జరిగింది.ఆళ్లగడ్డ మండలంలో ఏ సమస్యలు లేకుండా ప్రతి ఒక సమస్యను పరిష్కరించి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల కోసం కష్టపడుతుంటే, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న వైసిపి నాయకులు మొన్నటికి మొన్న లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడడం జరిగింది. మళ్లీ గురువారం నాడు జగన్మోహన్ రెడ్డి రాజధాని గురించి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు, మీ వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి మాత్రం రారు కానీ మేము ఇచ్చే జీతాలు మాత్రం మీకు కావాలి, మీరు ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.వైసిపి నాయకులకు తాను ఒకటే చెబుతున్నా ఏదైనా ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని అనవసరమైన డైవర్షన్ పాలిటిక్స్ తీసుకొని వచ్చి మా టైమ్ ని వృధా చేయవద్దని ఎమ్మెల్యే అఖిల ప్రియా తెలియజేసారు.

# సంక్రాంతి పండుగకు క్రీడా కళ తెచ్చిన యువత

- పోలవరం హై స్కూల్ గ్రౌండ్‌లో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్.
- పోలవరంలో 'సంక్రాంతి' క్రికెట్ కళ.. యువతకు 'శాప్ల డైరెక్టర్ దిశానిర్దేశం!
- మైదానంలో క్రీడా ఉత్సాహం పోలవరంలో ఘనంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి డీఎస్పీ వెంకటేశ్వరరావు హెచ్చరిక
- లిబెట్టింగ్‌లు వద్దు - ఆటపాటలే ముద్దు యువతకు పోలీసుల హితవు.

**జనవరి.. 9( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పోలవరం హైస్కూల్ గ్రౌండ్‌లో యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.ముఖ్య అతిథుల రాకఈ కార్యక్రమానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, ఎస్సై పవన్ కుమార్, ప్రాజెక్టు జీఎం గంగాధర్, మరియు ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఇదే సందర్భంలో "స్ఫూర్తి" దినపత్రిక క్యాలెండర్ ను అతిథులు ఆవిష్కరించారు.



**అతిథుల ప్రసంగాలు – కీలక సూచనలు.** :కొవ్వాసు జగదీశ్వరి శాప్ డైరెక్టర్ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని కోరారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తాయని పేర్కొంటూ, టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి పోటీలకు తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

**ఎం. వెంకటేశ్వరరావు (డీఎస్పీ) :** పండుగ పూట యువత ఆటపాటలతో గడపడం సంతోషకరమన్నారు. అయితే, బెట్టింగులు, జూద క్రీడలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి జీవితాలను పాడుచేసుకోవద్దని హితవు పలికారు.

**.పవన్ కుమార్ (ఎస్సై).** :స్ఫూర్తితో ఆటను ఆస్వాదించాలని, ఎటువంటి అల్లర్లు, తగాదాలకు తావు ఇవ్వకూడదని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ల విజేతకు పోలీస్ శాఖ తరపున ట్రోఫీ అందజేస్తామని ప్రకటించారుముగింపు కార్యక్రమంలోటోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జట్లన్నీ కప్పు సాధించడమే లక్ష్యంగా పోరాడాలని అతిథులు ఆకాంక్షించారు.

# యువతలో క్రీడాస్ఫూర్తి నింపిన మెగా క్రికెట్ టోర్నమెంట్

- విజేతలకు బహుమతులు అందించిన కొవ్వాసు జగదీశ్వరి

ఏటా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాను కోవాసు జగదీశ్వరి

- ప్రథమ బహుమతి వాడపల్లి జట్టుకు 20,000/-.
- ద్వితీయ బహుమతి పెద్దూరు జట్టుకు 10,000/-.

**జనవరి..9 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** పోలవరం నియోజకవర్గం, చీడూరు పునరావాస గ్రామంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ముగిసింది.

**ఫైనల్ మ్యాచ్ విశేషాలు.** ముగిసిన పోరు హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో వాడపల్లి మరియు పెద్దూరు జట్లు తలబడ్డాయి.

- విజేత వాడపల్లి జట్టు అద్భుత ప్రదర్శనతో టైటిల్ కైవసం చేసుకుంది.

రన్నర్ పెద్దూరు జట్టు రన్నర్‌గా నిలిచింది.

బహుమతుల ప్రదానం

విజేతలకు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ప్రథమ బహుమతి వాడపల్లి జట్టుకు 20,000- నగదు.

ద్వితీయ బహుమతి పెద్దూరు జట్టుకు 10,000- నగదు.

ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ..ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటాయని కొనియాడారుఓటమి అనేది గెలుపుకు తొలిమెట్టు అని, ఓడిన జట్లు కృంగిపోకుండా మున్ముందు విజయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.క్రీడాకారులకు ప్రతి ఏటా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో పాటు ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్,విజయలక్ష్మి చీడూరు సర్పంచ్,రామలక్ష్మి ఉప సర్పంచ్,మరియు స్థానిక నాయకులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సహకార సంఘం ఉద్యోగుల రిలే దీక్షలు అయిదవరోజు

సహకార సంఘం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి


**పత్తికొండ జనవరి 9 (ప్రజా జ్యోతి) :** పత్తికొండ పట్టణంలోని స్థానిక కే డి సి సి బ్యాంక్ ఎదురుగా సహకార సంఘం ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి,సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం ఉద్యోగు లకు గత ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే 36 జీవన విడుదల చేస్తే నేటి వరకు అది అమలు చేయడంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని ఏ ప్రభుత్వం వచ్చినా సహకార సంఘం ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించడం తప్ప వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమైతు న్నాయని గత్యంతరం లేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మెలు దీక్షలకు పూనుకోవాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడిందని చిరుద్యోగులపైన ప్రభుత్వాలు ఇలాంటి ధోరణి ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో నిజాయితీగా విధులు నిర్వహించే ఉద్యోగు లకు ఆత్మహత్యలే శరణ్యం అవుతాయని వెంటనే 36 జీవని వెంటనే అమలు చేసి వయో పరిమితి 62 సంవత్సరా లకు పెంచాలని 2019 తర్వాత ఉద్యోగంలో చేరిన వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రమాద బీమా ఆరోగ్య భీమా వర్తింప చేయాలని గ్రాడ్యుయేటి అమలు చేయాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో సహకార సంఘం ఉద్యోగు లకు అండగా నిలబడి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ దీక్షలకు మండల పరిధిలోని గ్రామాల రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉద్యోగులు రహంతుల్లా, గిడ్డయ్య, ఏసు ప్రవక్త, మల్లికార్జున, చాంద్బాషా, శివ శంకర్ గౌడ్, రమణ, ఎర్రి స్వామి, నాయుడు, గిరేంద్ర, మధు, రాజశేఖర్, సతీష్, జి రామకృష్ణ, ఆనందు, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# సురక్షత ప్రయాణం మీకుటుంబానికి ఆనందం ఇస్తుంది

నిర్లక్ష్యం వద్దు!..నియంత్రణ పాటించండి!..

ఎస్సై సంతోష్ కుమార్..



**వి.ఆర్.పురం,జనవరి9(ప్రజాజ్యోతి) :** సురక్షత ప్రయాణం చేయండి, నిర్లక్ష్యన్ని నియంత్రణ చేయండి,మీజీవితం మీ కుటుంబ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని,ఎస్సై సంతోష్ కుమార్,వివరించారు.శుక్రవారం రేఖపల్లి, పోలీస్ స్టేషన్ సెంటర్లో వాహన తనిఖీలు తన సిబ్బందితో కలిసి నిర్వహించారు.ఈసందర్భంగా వాహాన దారులకు పలు సూచనలు చేశారు.కారు ప్రయాణంలో!సీటు మిమ్ములను మృత్యువాత పడకుండా!రక్షస్తుందని సూచించారు.ఒక్క నిమిషం ఆలస్యమైనా పర్వాలేదు కానీ!ఒక్క నిమిషం నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాతాపానికి గురిచేస్తుందని గుర్తుచేశారు.మీభద్రతకోసం హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు.తలకు తలిగే చిన్నగాయం ప్రాణాంతకం కావచ్చని.తప్పకుండా హెల్మెట్ ధరించాలని,చెప్పినా వినకుంటే పోలీస్ పవర్ చూపిస్తామని హెచ్చరించారు.ప్రమాద రహిత ప్రయాణం భద్రతతో కూడినజీవనం ప్రతీఒక్క వాహాన దారుడు గమనించాలని,ధిక్కరించి వ్యవహారిస్తే చూస్తూఊరుకొంమని పేర్కొన్నారు. అతివేగం,మద్యం సేవించి వాహానం నడపడం,మొబైల్ ఫోన్ వినియోగం,ట్రాఫిక్ నిబంధనలు, ఉల్లంగనే ప్రమాదానికి కారణమని తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం లేదన్నారు.ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:

ఎస్ఐ రాజాకుల్లయప్ప

హెల్మెట్ తప్పనిసరి: పోలీసుల హెచ్చరిక



**మడకశిర ఇన్చార్జ్, (ప్రజా జ్యోతి) జనవరి 9:** గుడిబండ: మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో శుక్రవారం సాయంత్రం గుడిబండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజాకుల్లయప్ప నేతృత్వంలో పోలీసులు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీలో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను ఆపి, వాటి పత్రాలను పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి ముఖ్యమైన పత్రాలు కలిగి ఉన్నారా లేదా అన్నదాన్ని అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజాకుల్లయప్ప మాట్లాడుతూ, "ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించాలి. హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, వాహన పత్రాలు సమగ్రంగా ఉంచుకోవడం వంటి ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు," అని తెలిపారు. యువతలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అలాగే, ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు తనిఖీలను కఠినంగా నిర్వహిస్తున్నారని, ప్రజల భద్రతే తమకు ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. "ప్రజల సహకారం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ సాధ్యం కాదు. అందరూ చట్టాలను గౌరవించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలి," అని ఆయన పిలుపునిచ్చారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వసంత...!!!!



**జి.కొండూరు:(జనవరి 09,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు పాలపర్తి నాగేశ్వరరావు కుమార్తె నాగభవాని అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.ఆమె సంస్మరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.నాగభవాని చిత్రపటం వద్ద పుష్పములు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె తల్లిదండ్రులను పరామర్శించి, ఆమె అనారోగ్య పరిస్థితిపై వాకబు చేసి మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. చిన్న వయసులోనే నాగభవానీ మృతిచెందడం పట్ల చలించిపోయారు. శోకసంద్రంలో ఉన్న ఆమె తల్లిదండ్రులను ఓదార్చారు.అలాగే కొండపల్లి ఏబీఎం పేటలో అటవీశాఖ గార్డు సిరావూరు సుధాకర్ మాతృమూర్తి గ్రేస్ విమల మృతిచెందగా ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు

కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్



**తుగ్గలి జనవరి 8 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి లోని స్థానిక సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు, ఈ సంబరాలలో మహిళలకు తాలుకాస్తాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు, ముగ్గుల పోటీల కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా దుర్గిల మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ శ్రీమతి సుజాత, మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సరస్వతి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాధన విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ దండు భాస్కర్ మాట్లాడుతూ మన తెలుగు పండుగలు, పద్ధతులు ఎల్లప్పుడూ మర్చిపోకూడదని మన పండగల ప్రాముఖ్యత మరియు సంక్రాంతి విశిష్టత గురించి తెలియజేశారు.ముగ్గుల పోటీలో గెలిచిన వారికి మూడు బహుమతులు ఇవ్వడం జరిగింది పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రైజ్ కూడా ఇవ్వడం జరిగింది, మొదటి బహుమతి ఇచ్చిన దాత మదనంతపురం బంగి శివశంకర్ బాగలహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొని దిగ్విజయంగా పూర్తిచేశారు.

# తుగ్గలి నోవి హై స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

నోవి హై స్కూల్ హెడ్మాస్టర్ సి తిప్పయ్య



**తుగ్గలి జనవరి 9 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి లో నోవి హై స్కూల్ ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యకలాపాలతో పాటు సంక్రాంతిని ప్రతిబింబించే రంగవల్లులు, గొబ్బెమ్మలు, కోలాటం, భోగిపళ్లు, వివిధ కళారూపకాలు, హరిదాసులు, కొమ్ముదాసులు, సోదమ్మ, పిట్టలదొర వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సి,తిప్పయ్య మాట్లాడుతూ సంప్రదాయ బద్ధమైన ఏ అంశమైనా రాబోయే తరాలకు ఉన్నతమైన ఆరోగ్యాన్ని, మంచి ఆలోచనా శక్తిని అందించే ఉద్దేశంతో ఉంటాయని తెలిపారు. సంక్రాంతి పండుగ మన సంస్కృతికి సంప్రదాయానికి ప్రతిక అని, భావి తరాల భవిష్యత్తు పౌరులు అయినటువంటి విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలు విశిష్టతల గురించి, తెలుసుకొని ఆచరించడానికి అవకాశం ఉంటుందని,మరియు ప్రకృతిలో వచ్చే మార్పుల గురించితెలుసుకుంటారని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుంచి పాఠశాల సెలవులు ప్రకటించడంతో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాధిక హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**బద్వేల్ జనవరి 09 (ప్రజా జ్యోతి న్యూస్) :** స్థానిక పట్టణంలోని రాధిక హైస్కూల్ లో శుక్రవారం నాడు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా అందమైన రంగవల్లులు వేయడం, గాలిపటాలు ఎగురువేయడం జరిగింది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన చక్కని సంప్రదాయ నృత్యాలు, గొబ్బిళ్ళ పాటలు అందరిని అలరించాయి. విద్యార్థులు ఎంతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామన బోయిన విజయభాస్కర్, హెడ్మాస్టర్ శ్రీ రామ్ బుజ్జి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికలో తూర్పు భాగాన స్థలం ఇవ్వండి.



**ముత్తుకూరు, జనవరి 9 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రం హిందూ స్మశాన వాటికలో క్రైస్తవుల సమాధుల తోటకు కొంత భూమిని కేటాయించాలని ముత్తుకూరు మండలం పాస్టర్స్ ఫెలోషిప్ శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా క్రైస్తవుల కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో సహకరిస్తూ భూమి మంజూరు, అర్హులైన ఫాస్టర్స్ కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఎం ఎం పి ఎఫ్ తెలియజేసింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, క్రైస్తవుల విశ్వాసులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు


## అదా నీ కృష్ణపట్నం పోర్టుకు పర్యావరణ అవార్డు.



**ముత్తుకూరు, జనవరి 9 ( ప్రజా జ్యోతి) :** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ 19వ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛాంపియన్-ఎన్విరాన్మెంట్ ఎక్సలెన్స్ 2025 అవార్డును గెలుచుకుంది. ఈ విషయాన్ని ఏకేపీఎల్ యాజమాన్యం శుక్రవారం తెలియజేసింది పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కలకత్తా లో నిర్వహించినపర్యావరణ భాగస్వామ్య సదస్సులో హెచ్ఎస్ఈ అధిపతి కౌశల్ సింగ్ కు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, పర్యావరణ శాఖ రోష్ని సేన్ ఈ అవార్డును అందజేశారు. ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నందుకు బృందాన్ని ఏకేపీఎల్ సీఈవో జగదీష్ పటేల్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండోసారి అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.

## బద్వేల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలి

– ఆర్డీవోకు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) వినతి



**బద్వేల్, జనవరి 9, (ప్రజా జ్యోతి న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో బద్వేల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆవుల కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న జర్నలిస్టులకు బద్వేలులో ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ లేకపోవడంతో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని ఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్డిఓ చంద్రమోహన్ మాట్లాడుతూ బద్వేలులో జర్నలిస్టుల సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు మీ యొక్క వినతిని కలెక్టర్ కు కూడా పంపించి జర్నలిస్ట్ ల ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేసేవిధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం ఏపీ ఎంఎఫ్ ఉపాధ్యక్షులు డి.వెంకట సురేష్ బాబు,సెక్రటరీ రఘురాములు, వర్కింగ్ సెక్రటరీ డి .సురేష్ బాబు, జాయింట్ సెక్రటరీ కిషోర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు రహీం, రవి కుమార్, చాన్ బాషా,వెంకటసుబ్బయ్య లు పాల్గొన్నారు.

## గ్యాస్ పై అదనపు వసూలు చేస్తే కఠిన చర్యలు

గ్యాస్ వినియోగదారులు బిల్లుకు మించి ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదు

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవింద రావు, ఐ.ఏ.ఎస్.



**పెద్దకడబూరు జనవరి 9 ( ప్రజా జ్యోతి ) :**వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ గ్యాస్ సిలిండర్ బిల్లులో పేర్కొన్న ధరకు మించి ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గోవింద రావు స్పష్టం చేశారు.దీపం--2 పథకం అమలు తీరుపై క్షత్రస్థాయిలో పరిశీలన, ప్రజల నుండి నేరుగా అభిప్రాయాలు తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లాకు విచ్చేసిన పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, పెద్దకడుబూరు మండల కేంద్రంతో పాటు ఆ మండలానికి చెందిన హనుమాపురం గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గత మూడు నెలలుగా ఐ.వి.ఆర్.ఎస్. (×ఎ=మా) ప్రజాభిప్రాయ సేకరణలో పనితీరు వెనుకబడినట్లు గుర్తించిన పెద్దకడుబూరు మండలంలోని మాధురి భారత్ గ్యాస్ ఏజెన్సీ పనితీరును డైరెక్టర్ ప్రత్యేకంగా తనిఖీ చేశారు.ఆ ఏజెన్సీ పరిధిలోని వినియోగదారులతో నేరుగా మాట్లాడి గ్యాస్ సిలిండర్ సరఫరా విధానం, బిల్లింగ్ విధానం, ధరల వసూలు తీరుపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ప్రకారం, గ్యాస్ సిలిండర్ బిల్లు ధర రూ.916/-గా ఉండగా, కొన్ని గ్రామాల్లో రూ.920/- నుండి రూ.930/- వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు డైరెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా హనుమాపురం గ్రామంతో పాటు పెద్దకడు బూరు మండలంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే తరహా అదనపు వసూలు జరుగుతున్నట్లు వినియోగదారులు స్పష్టంగా తెలియజేశారు. ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ శ్రీ గోవింద రావు, ఐ.ఏ.ఎస్., గ్యాస్ సిలిండర్ బిల్లులో పేర్కొన్న ధరకు మించి ఏ రూపంలోనూ అదనపు వసూలు చేయరాదని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, డిస్ట్రిబ్యూటర్లు మరియు డెలివరీ బాయ్స్‌ను కఠినంగా హెచ్చరించారు. భవిష్యత్తులో ఎక్కడైనా అదనపు వసూలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత ఏజెన్సీ లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, గ్యాస్ డెలివరీ సిబ్బంది వినియోగదారులతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సేవల నాణ్యతను మెరుగుపరుచుకోవాలని డైరెక్టర్ సూచించారు. గ్యాస్ వినియోగదారులు కూడా తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, బిల్లులో పేర్కొన్న ధరకు మించి ఎలాంటి అదనపు మొత్తాలు చెల్లించవద్దని ఆయన స్పష్టంగా తెలియజే శారు.ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం--2 పథకం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు న్యాయమైన ధరలకే గ్యాస్ సిలిండర్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, గ్యాస్ ఏజెన్సీల పనితీరుపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎలాంటి అక్రమ చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్‌తో పాటు మండల తాసిల్దార్ గీత ప్రియదర్శిని మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కీలకం




**డోన్ ప్రజా జ్యోతి :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు నిరంతరం అంకితభావంతో కృషి చేసిన డోన్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన నాయకంటి జయరాముడు, నాయకంటి కళ్యాణ్ కుమార్ లు ఉత్తమ కార్యకర్తలు గా గుర్తించి ప్రత్యేకంగా ప్రశంస పత్రం అందజేసింది. కార్యకర్తల సేవలను గౌరవిస్తూ రాష్ట్ర స్థాయిలో ఈ గుర్తింపు లభించడం డోన్ నియోజకవర్గానికి గర్వకారణంగా మారింది.పార్టీ కార్యక్రమాల అమలులో ముందుండి పనిచేయడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా కృషి చేయడం వంటి అనేక సేవలను ఎన్నో సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వర్తించినందుకే ఈ గౌరవం దక్కిందని పార్టీ నేతలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకంటి జయరాముడు, నాయకంటి కళ్యాణ్ కుమార్ తమను ఉత్తమ కార్యకర్తలు గా గుర్తించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే తమ రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ ప్రోత్సాహం, మార్గనిర్దేశం అందిస్తూ సహకరిస్తున్న డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి, సుజాతమ్మ కి, ధర్మారం మండల ఉపాధ్యక్షుడు బోయ సంజీ వుడు కి ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలిపారు.ఈ అవార్డు తమ పై మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజు ల్లో తెలు గుదేశం పార్టీ బలోపేతం కోసం, ప్రజా సంక్షమమే లక్ష్యం గా మరింత ఉత్సాహంతో పనిచేస్తామని జయరా ముడు, కళ్యాణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఏపీ టిడ్కో గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే బి.వి. సబ్ కలెక్టర్



**ఎమ్మిగనూరుజనవరి 09 (ప్రజా జ్యోతి):** పట్టణం సోగనూరు రోడ్డుకు సమీపంలో నిర్మాణం పూర్తి దశలో ఉన్న ఏపీ టిడ్కో (AP TIDCO) గృహాలను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ ఆంజనేయులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, గృహాల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. మొత్తం 1008 టిడ్కో గృహాలు నివాసానికి సిద్ధంగా ఉన్నాయని, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల పనులు తుది దశలో పూర్తవుతున్నాయని అధికారులు వివరించారు.సంక్రాంతి పండుగ అనంతరం లబ్ధిదారులకు ఈ గృహాలను పంపిణీ చేసి నివాసానికి అప్పగించేలా ప్రణాళిక రూపొందించామని ఎమ్మెల్యే బీ వీ తెలిపారు. పేదలకు సొంత ఇల్లు అనే ప్రభుత్వ లక్ష్యం త్వరలోనే నెరవేరబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తాసిల్దార్ కే శ్రీనివాసులు, హౌసింగ్ డిఇ ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, సంబంధిత అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మినీ గోకులం షెడ్ ను ప్రారంభించిన ఎంపీడీవో భాగ్యలక్ష్మి



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 09 :** రుద్రవరం మండలంలోని ఆలమూరు గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మ మినీ గోకులం షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పల్లె పండుగ2.0 కార్యక్రమంలో భాగంగా మంజూరైన మినీ గోకులం షెడ్డును ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆలమూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది సమయాపాలన పాటించాలన్నారు. అన్ని పథకాలకు సంబంధించిన సర్వేలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాదరెడ్డి, ఉపాధి ఈసీ సుబ్బన్న, కార్యదర్శి పాములేటి, టిడిపి నాయకులు బాచేపల్లి పత్తి నారాయణ, పత్తి లక్ష్మనారాయణ, పలువురు ఉపాధి సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాంటిస్సోరిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**తాళ్లపూడి, జనవరి 9,ప్రజాజ్యోతి న్యూస్ :** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. తాళ్లపూడి మాంటిస్సోరి హై స్కూల్ లో శుక్రవారం నాడు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలు రంగవల్లుల పోటీలో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వివి అనీష్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమైన సంక్రాంతితో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని కోరారు. విద్యార్థులు వేసిన రంగవల్లులు ఒకదానికి మించి ఒకటి పోటీగా ఉన్నాయని కొనియాడారు. మామిడి తోరణాలు, గంగిరెడ్లు, గొబ్బెమ్మలు, పిండివంటలతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. రంగవల్లుల పోటీల్లో విజేతలతో ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రు పాల్గొన్నారు

## స్వర్ణ భారతిలో అత్యంత ఘనంగా సంక్రాంతి వేడుకలు



**తాళ్లపూడి, జనవరి 9 ,ప్రజాజ్యోతి న్యూస్ :** కొవ్వూరు మండలం ధర్మవరం స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సంక్రాంతి వేడుకలను కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు మరియు ప్రిన్సిపల్ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో బొమ్మల కొలువు, భోగి మంటలు మరియు సంక్రాంతి ముగ్గులు, గాలిపటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల సంప్రదాయ వస్త్రాలంకరణ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ సత్తిరాజు, కీర్తి లక్ష్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతల ఆనందాల హరివిల్లు"సంక్రాంతి"

**మన సంస్కృతి,సాంప్రదాయాలను భావి తరాలకు అందించే బాధ్యత మనందరిది**

**శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కడియాల వెంకట్,ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మ**

**ఎటపాక,జనవరి 09 ప్రజాజ్యోతి:** సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింబిచేలా జరుపుకునే పండుగ సంక్రాంతి అని, పంట చేతికి వచ్చిన అన్నదాతల ఆనందాల హరివిల్లే ఈ సంక్రాంతి వెలుగులని శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కడియాల వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మ పేర్కొన్నారు.ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుజాత, చంద్రిక,డా.చైతన్య ప్రసాద్ హాజరయ్యారు.ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలా సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిచేలా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. హరిదాసుల వేష ధారణలో విద్యార్థులు అందరిని అలరించారు.ఇసుర్రాయి,రోలు, రోకలి,ఎడ్ల బండి, పెరుగు చిలికే కవ్వం ఇతరత్ర అన్ని కళ్ళకు కట్టేలా ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రాధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు, పాఠశాల ఆవరణలో జాగ్రత్తలు పాటిస్తూ ఘనంగా భోగిమంటలు వేసి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.తొలుత విద్యార్థునులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో విద్యార్థునులు వైవిధ్యంగా ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ విశిష్ఠత తెలిసేలా రంగవల్లులను తీర్చి దిద్దారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఆచార సంప్రదాయాలపై అవగాహన కొరవడుతోందని,అందుకే విద్యార్థులకు ఈ పండుగలపై మరింత ఆసక్తి పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ మల్లికా, శ్రీనివాసరావు,సంధ్య ప్రసన్న, జ్యోత్స్న,అప్పాజీ నాగేశ్వరరావు,వరలక్ష్మ నాగేంద్రమ్మ,నమ్రత రమాదేవి ,శివాని,శ్రీనివాస్, వాసవి, ఇమాన్వి,జయంతి, వాసవి,శివదేవి,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న భూమా జగత్



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 09 :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు ఆళ్లగడ్డ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు భూమా విఖ్యాత రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు మండల కేంద్రం రుద్రవరం కు చెందిన శేషపాణి, కి రూ 50,000 సాకలి నరసమ్మ రూ 32000, కోటకొండ ఉమాదేవి రూము 31 000, సోలవేటి మోహన్ రావు రూ 1 లక్ష 64000 దూదేకుల బాలకాశమ్మ రూ 47,000, డొల్లు బాల నరసమ్మ రూ 20000, కొమ్మలపాటి పాండు రూ40000 మొత్తం రు4 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మొలక గుర్రప్ప తదితరులు ఉన్నారు.

# దివంగత బి.వి. మోహన్ రెడ్డి గారి టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్‌లో విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు జనవరి 09(ప్రజా జ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా, దివంగత బి.వి. మోహన్ రెడ్డి గారి స్మృతిలో టోర్నమెంట్‌లో జరిగిన గ్రాండ్ ఫైనల్ మ్యాచ్‌లో ఎమ్మిగనూరు చైతన్య జట్టు విజేతగా నిలవగా, హెబ్బాళి జట్టు రన్నర్స్‌గా నిలిచింది. విజేతలు మరియు రన్నర్స్ జట్లకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని తెలిపారు. దివంగత శ్రీ బి.వి. మోహన్ రెడ్డి గారి స్మృతిలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, టీడీపీ జిల్లా సెక్రెటరీ బందే నవాజ్, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, ప్రజా ప్రతినిధులు, టోర్నమెంట్ నిర్వాహకులు, స్థానిక నాయకులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# రేవూరు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ..



**అనంతసాగరం జనవరి 9,ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతసాగరం మండలంలోని రేవూరు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ పాటు డిప్యూటీ ఎంపీడీఓ లు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు.ఎంపీడీఓ పి ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా నియమిత కార్యాలయ వేళలను పాటించాలని సూచించారు. కార్యస్థలాన్ని విడిచి క్షేత్రస్థాయి పనుల కోసం వెళ్లినప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.డిప్యూటీ ఎంపీడీవో జీఎస్డబ్ల్యూఎస్ షానవాజ్ మాట్లాడుతూ ఏకీకృత కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా ఎస్టీ కులాలకు సంబంధించిన సర్వేను వెంటనే పూర్తిచేయాలని సూచించారు. అలాగే సిటిజన్ ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య ఇంటి పన్ను వసూలును వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అధికారులు మినగల్లు గ్రామ సచివాలయాన్ని సందర్శించి, తదుపరి సోమశిల గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.

# స్వచ్ఛత సంక్రాంతి లో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి డి వసుమతి



**విడవలూరు జనవరి 9 ప్రజా జ్యోతి :** మండలంలోని చౌకిచర్ల, వావిళ్ళ, దంపూరు,దండిగుంట, వారిని, గాదెలదిన్నె, రామతీర్థం పంచాయతీలను, సచివాలయాలను సందర్శించిన.జిల్లా పంచాయతీ అధికారి డి వసుమతి స్వచ్ఛ సంక్రాంతి శానిటేషన్ కార్యక్రమంలో భాగంగాస్వచ్ఛ సంక్రాంతి లో భాగంగా రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను జెసిపి సహాయంతో పలు పంచాయతీలు తీయించిన వైనాన్ని గమనించారు మరియు మరికొన్ని సలహాలు సూచనలు అందించారు. డ్రైనేజ్ క్లీనింగ్, పేడ దిబ్బలు చెత్త కుప్పలు పూర్తిగా సంక్రాంతి లోపు తొలగించవలసిందిగా సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఊరికి మొదట్లో సంక్రాంతి పండుగకు పల్లెలకు వచ్చే ప్రజల కోసం ఆహ్వానం పలుకుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. వీలున్నచోట్ల మొక్కలను నాటుకోవాల్సిందిగా సూచించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి, డిప్యూటీ ఎంపీడీవో, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొందూరు డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**- మామిడి తోరణాలతో కళకళలాడిన కళాశాల ప్రాంగణం**

**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థులు వేసిన రంగవల్లికలు**





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల , ప్రభుత్వ జూనియర్ కళాశాల సంయుక్తంగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,ఉపన్యాసకులు , బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలతో, పూల మాలలతో సాంప్రదాయ బద్ధంగాఅలంకరించారు. విద్యార్థులు వేసిన రంగు రంగుల రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భోగి ,సంక్రాంతి పండగల ప్రాముఖ్యతను తెలియ జేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు ,హరిదాసు వేషధారణ, పాటల పోటీలు విద్యార్థుల ప్రసంగా లు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ .మ ధుసూదన్ రావు గారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి ఇంద్ర గారు మాట్లాడుతూ సంక్రాంతి భారతీయ సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీక అని ఇలాంటి సంయుక్త కార్యక్ర మాలు విద్యార్థుల్లో ఐక్యత ,సామాజిక విలువలను పెంపొందిస్తాయని తెలియజేశారు.సంక్రాంతి సంబరాలు కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణాన్ని నెలకొల్పి విద్యార్థులకు ఆనంద అనుభూతిని కలిగించాయి.

# ఉప్పర్లపల్లి గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి నిర్వహించినపంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ శరన్ నాయక్





**తుగ్గలి జనవరి 9 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలోని ప్రధాన వీధికి పక్కన రోడ్డుకు అడ్డముగా చాలా నెలల నుంచి రాళ్లు పడి, ఇబ్బంది కరంగా తయారైంది. పది రోజుల క్రితం ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి ఉప్పర్లపల్లి గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తుండగా, సదరు వీధి ప్రజలు కంప్లైంట్ చేసి ఉన్నారు. ఈ రస్తాలో నుండే ప్రజలు రేషన్ డీలర్ దగ్గరకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సి ఉంది. ఆ సందర్భంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతూ వెళుతుండేవారు. స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా సదరు ఇంటి యజమానులతో మాట్లాడిసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ శరన్ నాయక్ ఆ రస్తాలో అడ్డముగా ఉన్న బండరాళ్లను తొలగింప చేసి, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఆ రస్తాను శుభ్రంగా చేయించడం జరిగింది. ప్రస్తుతం ప్రజలు రాకపోకలు చాలా సాఫీగా సాగిస్తున్నారు.

# గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అమర్నాథ్ రెడ్డి



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 09 :** ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం డాక్టర్ అమర్నాథ్ రెడ్డి 26 మంది గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గర్భము నిలిచినదని తెలిసిన వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్త వద్ద పేరు నమోదు చేసుకొని మాతా శిశు సంరక్షణ కార్డు తీసుకోవాలన్నారు.తరువాత ధనుర్వాతం,డిప్తీరియా వ్యాధులు రాకుండా మొదటి మోతాదు టీకా వేయించుకోవాలని ఒక నెల వ్యవధితో రెండో మోతాదు టీకా తీసుకోవాలన్నారు.గర్భిణీ స్త్రీకి సంపూర్ణ పౌష్టికాహారం,సరైన నిద్ర తో పాటు తగినంత విశ్రాంతి అవస రమన్నారు.రక్తహీనత రాకుండా ముందుగానే ఐరన్ ఫోలిక్ మరియు క్యాల్షియం టాబ్లెట్లు వాడాలన్నారు.సురక్షత ప్రసవం కోసం ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించాలన్నారు ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ పార్వతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప సన్నిధిలో జితేంద్ర గౌడ ప్రత్యేక పూజలు.

**సేవా భావంతో భక్తులకు అన్నదానం.**



**కళ్యాణదుర్గం : జనవరి 9,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణ దుర్గం గడ్డపై ప్రజాసేవే లక్ష్యంగా సాగుతున్న టీడీపీ యువ నాయకుడు కె.ఎల్. జితేంద్ర గౌడ శుక్రవారం పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.అయ్యప్ప మాలధారుల కోసం ఆయన ప్రతిఏటా జనవరిలో సాగించే శాశ్వత అన్నదాన మహోత్సవం ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతోంది.సేవా దృక్పథంతో జితేంద్ర గౌడ చేస్తున్న ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సందీప్,ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో మాలధారులు పాల్గొని,జితేంద్ర గౌడ సంకల్పాన్ని కొనియాడారు.రాజకీయం అంటే కేవలం అధికారం కాదు,ప్రజా సేవ అని ఆయన మరోసారి నిరూపించుకున్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ నందు ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



రుద్రవరం ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర రావు అధ్యక్షతన, పీ.డి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో, వైస్ ప్రిన్సిపాల్ రజినీ, దివాకర్ సంధాన కర్త, ఉపాధ్యాయ బృందం మరియు ఆఫీస్ సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం,సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకునేలా పాల్గొని, భోగి మంటలు, ముగ్గుల పోటీలు, సంక్రాంతి పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. పండుగల ప్రాముఖ్యతను, మన సంప్రదాయాలను విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంక్రాంతి పండుగ ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విలువలు విద్యార్థులలో పెంపొందుతాయని ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు.

# రొంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న భూములను రీ సర్వే నిర్వహించి గిరిజనులకు పట్టాలుమంజూరు చేయాలని అనంతగిరి మండల జ.డ్పి.టి.సి ప్రజావాణిలో ఫిర్యాదు.



**అనంతగిరిమండలం. జనవరి 9. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.రొంపల్లి పంచాయతీ. రొంపల్లి రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 1.లో సుమారు 353.ఎకరాల భూమి ఉండగా అందులో 200 .ఎకరాల భూమి అటవీశాఖఆధీనంలో ఉంది. ఎన్నో ఏళ్లుగా కరకవలస గ్రామానికి చెందిన 32. గిరిజన రైతులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేయకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని.భూముల రీ సర్వే నిర్వహించి కరకవలస గ్రామానికి చెందిన గిరిజన రైతులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం నాడు పాడేరు ఐ.టీ.డీ.ఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అనంతగిరి మండల జ.డ్పి.టి.సి దిసరి గంగరాజు లిఖితపూర్వకంగా పాడేరు ఆర్డీ.వో ఫిర్యాదు చేశారు. రైతులుకుపట్టాలు లేకపోవడం వల్ల రైతు భరోసా. మరియు తదితర పథకాలు పొందలేకపోతున్నారని తక్షణమే సర్వే నిర్వహించి రైతులకు పట్టాలు మంజూరు చేయాలని జ.డ్పి.టి.సి కోరడంతో ఆర్డీ.వో స్పందించి సర్వే నిర్వహణపై సంబంధితఅధికారులకు ఆదేశాలు జారి చేశారనిజె.డ్పి.టి.సి.గంగరాజు తెలిపారు.

# డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన తుగ్గలి ఎస్సై నరేష్



**తుగ్గలి జనవరి 9 (ప్రజా జ్యోతి) :** మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై నరేష్ అన్నారు. తుగ్గలి లోని ఎంపీడీవో ఆఫీస్ దగ్గర మూడు రోడ్ల కూడలి నందు వాహనదారులను డ్రింక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మైనర్ బాలికలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఎస్సై నరేష్ తెలిపారు. వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్, రహదారి నియమ, నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే మైనార్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. తల్లిదండ్రులు బాధలు పడవలసి వస్తాదని తెలిపారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకు వెళ్లడం నేరమన్నారు. రహదారి భద్రత నియమ, నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని, అతిక్రమించిన వారిపై అపరాధ రుసుం, చలానాలు విధిస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహన దారులు ఏకాగ్రతతో వాహనాలను నడపాలని కోరారు. డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రత నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే మండలస్థాయి షటిల్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజా జ్యోతి – బ్రహ్మంగారిమఠం :** మైదుకూరు శాసనసభ్యులుపుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో మండల కేంద్రంలోని ఆర్ సి ఎం స్కూల్ నందు సంక్రాంతి సందర్భంగా షటిల్ మండల స్థాయి టోర్నమెంట్ ప్రారంభం అయ్యాయి. మొదటి బహుమతి తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి 10016 /రూ ట్రోఫీ రెండవ బహుమతి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి 5016/రూ ట్రోఫీల స్పాన్సర్ యల్లటూరు సాంబశివారెడ్డి సొసైటీ అధ్యక్షుడు తెలుగుదేశం మండల నాయకుడు పూజ శివయ్య యాదవ్ ఈ టోర్నమెంట్ ఈనెల శనివారం ప్రారంభం కానున్నాయి.

# సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే బీవీ

**నందవరం జనవరి09 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని హాలహర్వి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హోటల్ రసూల్ కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 2 లక్షల 59 వేల 800 రూపాయల చెక్కును ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా చెక్కును అందుకున్న రసూల్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ దాదాపు ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు చేసుకున్నాని సీఎం సహాయనిది కు దరఖాస్తు చేసుకోగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,గ్రామ అధ్యక్షలు ఎర్రన్న,మాజీ గ్రామ అధ్యక్షలు బోయ నాగరాజు లు ఎమ్మెల్యే బీవీ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రత్యేక చొరవ చూపి రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందలు రూపాయలు మంజూరు చేపించారని అన్నారు.నాకు సహాయం చేసిన బీవీ కుటుంబానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేదలను ఆదుకోవడంలో బీవీ కుటుంబం ముందుంటుందని నిరూపించుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ



కార్యక్రమంలో మండల కార్యదర్శి ప్రభుదాస్,మండల నాయకులుగోవిందు,జగన్నాథ్ రెడ్డి,దాస్,కార్పెంటర్ ఖజా, ఎర్రంనాయుడు,ప్రభాకర్,కరెంట్రాఘవేంద్ర,నాగేష్,ఖాసీం,దుబ్బన్న,వెంట్రాముడు,మాబుతదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 'మార్చురీ గది' ప్రారంభం

## ప్రజల అవసరాలను గుర్తించి సేవలు అందించడం అభినందనీయం: ఎమ్మెల్యే శిరీష దేవి

**చింతూరు,జనవరి 09 (ప్రజాజ్యోతి) :** స్థానిక ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మార్చురీ గదిని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ. 2.80 లక్షల సొంత నిధులతో ఈ గదిని నిర్మించారు.మార్చురీ గది ప్రారంభోత్సవం అనంతరం నిమ్మలగూడెంలోని జమాల్ ఖాన్ ప్రాంగణంలో ప్రత్యేక 'దర్బార్ల నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు సంక్షమ కార్యక్రమాలను చేపట్టారు.మహిళా సాధికారత ద్వారా రూ. 24 వేల విలువైన కుట్టు మిషన్ల పంపిణీ. క్రికెట్,వాలీబాల్ క్రీడాకారులకు 14 స్పోర్ట్స్ కిట్ల అందజేత.ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన నాలుగు కుటుంబాలకు రూ. లక్ష విలువైన ఇనుప పైపులు, సిమెంట్ రేకుల పంపిణీ."డా.జమాల్ ఖాన్





సేవలు ఆదర్శనీయం" ఎమ్మెల్యే.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ,ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు.చింతూరు మండల అధ్యక్షలు,జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ తన సొంత నిధులతో వరద బాధితులను, అగ్ని బాధితులను ఆదుకోవడం అభినందనీయమని కొనియాడారు.పార్టీ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు ఆయన చేస్తున్న కృషిని ఆమె ప్రశంసించారు.ముంపు మండలాల ప్రజలకు పోలవరం పరిహారం చెల్లిస్తూ ధైర్యాన్ని ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్థానికులు అందించిన వివిధ సమస్యల దరఖాస్తులను ఆమె స్వయంగా పరిశీలించారు. జమాల్ ఖాన్ అభ్యర్థన మేరకు అధికారులతో చర్చించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాను కూడా గతంలో ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్‌ను కేటాయించానని, రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భాస్కర విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

## భోగి మంటలు,భోగి పళ్ళు, ఆటపాటలతో పండుగ సందడి





**చింతూరు, జనవరి (ప్రజాజ్యోతి):** చింతూరులోని భాస్కర విద్యానికేతన్ హైస్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ వీ. రంగయ్య, డైరెక్టర్ వేణుగోపాలరావు ప్రారంభించారు .ప్రధానోపాధ్యాయులు రాంబాబు ఆధ్వర్యం లో విద్యార్థుల తల్లుల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించగా, విద్యార్థుల కోసం వివిధ ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. చిన్నారుల తలలపై సంప్రదాయ రీతిలో భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. పాఠశాల ప్రాంగణంలో భోగి మంటలు వెలిగించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు.సంక్రాంతి ప్రత్యేక ఆకర్షణగా బసవన్న ఆటను సంప్రదాయ పద్ధతిలో నిర్వహించి, బసవన్నకు పళ్ళు, ఆహారం సమర్పించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏసీఓ త్రివీణతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని పండుగ వేడుకలను విజయవంతం చేశారు.

# ముగ్గుల పోటీలకు సంప్రదాయ దుస్తులు తప్పనిసరి

**శ్రీకాకుళం ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఈ నెల 11 వ తేదీ శ్రీకాకుళం పట్టణంలో ఎన్.టి.ఆర్. మున్సిపల్ గ్రౌండ్, ఏడు రోడ్ల కూడలి దగ్గర జరగనున్న ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించాలని కళింగ వేదిక ఆహ్వాన కమిటీ పిలుపునిచ్చారు. పోటీల్లో పాల్గొనే మహిళలతో పాటు నిర్వహణ కమిటీ సభ్యులు, పోటీలను తిలకించేందుకు వచ్చినవారు విధిగా తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులలో వచ్చి పండగ వాతావరణాన్ని అందరూ అనుభూతి చెందాలని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. విధిగా మహిళలు చీర, లంగావాణీ మొదలగు దుస్తులు, పురుషులు పంచె, పైజామా, లాల్చీ మొదలగు దుస్తులు ధరించి కార్యక్రమం స్థాయిని పెంచే విధంగా సంసిద్ధమై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

# ఒంటిమిట్ట మండల తాహసీల్దార్ ఆఫీస్ లో ఏసీబీ అధికారులు దాడులు...!



**జనవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కోనరాజు పల్లెకు చెందిన వీఆర్వో శ్రీనివాసరావు 15వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న కడప ఏసీబీ డిఎస్పి సీతారాముడు. పొలం కరెంట్ కు ఎన్ఓసి కోసం వీఆర్వో శ్రీనివాస్ రావు లంచం డిమాండ్. కోన రాజు పల్లె రైతులు అన్నదమ్ములు రాజారెడ్డి, రమణారెడ్డి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు.

# పర్యాటక కేంద్రం.. గండికోట ఉత్సవాల నిర్వహణ కు ముమ్మర ఏర్పాట్లు - పరిశీలించిన జిల్లా కలెక్టర్.

## ఏర్పాట్ల ను వేగవంతంగా పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**జనవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శుక్రవారం సాయంత్రం జిల్లా సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యం లో ఈనెల 11, 12, 13 తేదీల్లో గండికోట కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి.. ఉత్సవ నిర్వాహక ఏజెన్సీ వారికి అన్ని రకాల సూచనలు సలహాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి.10వ తేదీ (శనివారం) మధ్యాహ్నం లోపు ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి, భద్రతా చర్యలను పటిష్టం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్. ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక, కమాండ్ కంట్రోల్ రూమ్, స్టాల్స్ పార్కింగ్ ప్రదేశాలు, టెంట్ హౌస్ లు, అక్కడ కనీస సదుపాయాలు, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై పూర్తిస్థాయి దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్. గండి కోట ఉత్సవాల ను విజయవంతంగా నిర్వహించేందుకు తయారు చేసిన కార్యాచరణ ప్రణాళిక మేరకు ఏర్పాట్లను సంబందిత అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి. ఈ ఏర్పాట్ల పర్యటన లో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఇంచార్జి జెసి మరియు డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు,జిల్లా అధికారులు,ఆర్ డి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడల్లో బాపట్ల పోలీస్ సత్తా

## మూడు పతకాలతో మెరిసిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజును అభినందించిన జిల్లా ఎస్పీ



**బాపట్ల జనవరి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జాతీయ స్థాయిలో సత్తా చాటి అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక కావడం బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. విధి నిర్వహణతో పాటు క్రీడలలోనూ ప్రతిభ కనబరుస్తూ జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026లో మూడు పతకాలు సాధించిన స్పెషల్ బ్రాంచ్ విభాగానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ సిహెచ్. నాగరాజును శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పతకాలు, సర్టిఫికెట్లను పరిశీలించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.40 ప్లస్ కేటగిరీలో పోటీపడిన నాగరాజు షాట్‌పుట్, డిస్కస్ త్రోలో పసిడి, జావలిన్ త్రోలో రజత పతకాలు సాధించి జాతీయ వేదికపై సత్తా చాటారు. ఈ విజయం ద్వారా 2026 ఏప్రిల్‌లో థయిలాండ్‌లో జరిగే వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు.విధి బాధ్యతలతో పాటు క్రీడలలోనూ క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగడం ఇతర పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై కూడా రాణించి దేశానికి, రాష్ట్రానికి, జిల్లా పోలీస్ శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ జి. నారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెనుమల్లె - లక్ష్మివాడ జెడ్పిహై స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు.





**కాట్రేనికోన ప్రజాజ్యోతి:9 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమైన పండగల్లో అతిపెద్దపండగ గా చెప్పుకునే సంక్రాంతి హడావిడి సర్కార్ స్కూల్లల్లో నాలుగురోజులు ము ందుగానే వచ్చేసిం ది.కొత్తసంవత్సరం తొలిరోజుల్లో పాడిప ంటలు పుష్కలంగా ఇంటిళ్లపాధి ఆనందాలతో భోగిమంటల తో,పిండివం టల తో,ఆడపిల్లలు అలంకరణలతో, అల్లుళ్ల హడావుడితో హాయి గా చేసుకునే సాంప్రదాయ బద్ధమైన సంక్రాంతిశోభను సర్కార్ బడులల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కాట్రేనికోన మండ లం పెనుమల్లె-లక్ష్మవాడ గుత్తుల రామమూర్తి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిపి విద్యార్థులు ,గ్రామ పెద్దలసమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.సంక్రాంతి పండుగలో ప్రతిఅంశాన్ని విద్యార్థులు క్రోడీకరించి ఆకర్షణీయమైన వేషధారణతో గ్రామపెద్దలను, విద్యార్థులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు.ముఖ్యంగా సంక్రాంతి పండుగలో ఇళ్ళముందు తారసపడే చక్కనైన రంగవల్లిక లు,గొబ్బెమ్మలు, డుడూ బసవన్న హొయలు, పాడిపంటలు విశిష్ఠత, పిండివంటల రుచులు,దేవుళ్ళను కొలిచే ప్రభలు, తీన్మార్ డ్యాన్సులు విద్యార్థులు కళ్లకు కట్టినట్టు చూపించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ పెద్దలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# నేడు పవర్ కట్!

**జనవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణానికి విద్యుత్ సరఫరా చేసే 33/11 కె.వి. ఉపకేంద్రాలు, విద్యుత్ లైన్లు మరియు డీటిఆర్ (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు)లో నిర్వహణ పనులు జరగనున్నందున, 10-01-2026 (రెండో శనివారం) ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగవచ్చు. కార్యనిర్వాహక అవసరాల నిమిత్తం జరుగుతున్న ఈ నిర్వహణ పనులకు సహకరించవలసిందిగా మనవి అని యం.ఆర్. శ్రీనివాసుల రెడ్డిడిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ఏపిఎస్పిడీసీఎల్, ప్రొద్దుటూరు తెలియజేశారు.

# సురేంద్ర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం



**బద్వేల్ జనవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్) :** శుక్రవారం నాడు సురేంద్ర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుంతపల్లి వార్డు సచివాలయం నందు డాక్టర్ వై. శ్రీనివాసులు వైద్యాధికారి, ఉప ఆరోగ్య విద్యాధికారి బి. వెంగయ్య,సిద్ధవటం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు వీరి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబము ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే పాటించాలని గ్రామ మరియు వార్డు ప్రజలకు తెలియపరిచారు. బి.వెంగయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన ఆ వ్యక్తికి ఆ కుటుంబానికి ఎటువంటి వ్యాధులు వ్యాపించవని తెలిపారు, ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియా గురించి గ్రామ వార్డు ప్రజలకు ఈ జ్వరం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చర్యలను గురించి తెలియజేశారు. అలాగే హెల్త్ అసిస్టెంట్స్ శ్రీరామయ్య వి.జనార్ధన్ రావు మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులు గురించి,దోమలు ఉత్పత్తిఅయి ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించి గ్రామ మరియు వార్డ్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఆరోగ్య కార్యకర్త శివకుమారి ఆశా కార్యకర్తలు నిర్మల జయమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా స్టాప్. ఫేస్ వాష్ అండ్ గో!

వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో,
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతోన్న స్టాప్. ఫేస్ వాష్ అండ్ గో.



**జనవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లాలో రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చేపట్టిన స్టాప్. ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగుతోంది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు, తదితర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం కీటకాలు ద్వారా వచ్చే వ్యాధులను అరికడ్దాం

– ఆరోగ్య సహాయధికారి జనార్దన్ రావు



**దువ్వూరు, జనవరి 09 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని కానగూడూరు, కృష్ణంపల్లె గ్రామాలలో ఫ్రైడే డే లో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్, లార్వా, సర్వే జరపడమైనది లార్వా ప్రదేశాలను గుర్తించి అబేట్ ద్రావణాన్ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సహాయధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ దోమలు వృద్ధిచెందకుండా వారానికి ఒకసారి ఇంటిలోని నీరు నిల్వ ఉన్న తొట్లు, బానలు, కుండలు, ట్యాంకులు, కూలర్లు,ఫ్రిజ్ తదితరాల వాటిలోని నీటిని తొలగించి అరబెట్టాలన్నారు. ఇలా చేయడం వలన గ్రుడ్డు లార్వా దశలోనే అంతమొందించి దోమలు వృద్ధిచెందకుండా అంటువ్యాదులైన డెంగ్యూ మలేరియా చికున్ గున్యా వ్యాధులు ప్రభలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అలాగే స్క్రబ్ టైఫస్ అనేది కీటకాల ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన జ్వరవ్యాధని ఇది ముఖ్యంగా పచ్చిక, పొదలు, పొలాలు, చెత్త ఉన్న ప్రాంతాల్లో ఉండే సూక్ష్మ కీటకాల (చిగ్గర్ మైట్) కాట్ల ద్వారా ఇది మనుషులకు సోకుతుందని.ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచడం ద్వారా కీటకాల వల్ల వచ్చే వ్యాధులను నివారించవచ్చని చెత్త నిల్వలు, పొదలు, నీరు నిలిచే ప్రాంతాలు తొలగిస్తే కీటకాల పెరుగుదల తగ్గుతుందని ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీ హెచ్ ఓ ప్రభ, ఏ ఎన్ మ్స్ ,సలోమి, రాణెమ్మ, సుగుణ ఆశా కార్యకర్తలు, శివమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

# అబ్బురపరుస్తున్న ఆకాశమంత బంతి మొక్క..పది అడుగుల ఎత్తుతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది!

"చెట్టుకింద నిలబడితే పూలు అందవు..ఈ బంతి మొక్క ప్రత్యేకతే వేరు!"



**ఎటపాక,జనవరి 09,ప్రజాజ్యోతి:**సాధారణంగా బంతి మొక్కలు రెండు లేదా మూడు అడుగుల ఎత్తు వరకు పెరిగి పూలు పూస్తాయి.కానీ,పోలవరం జిల్లాలోని ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామంలో ఒక అద్భుతం చోటుచేసుకుంది. ఇక్కడి ఒకరి పెరట్లో పెరిగిన బంతి మొక్క ఏకంగా పది అడుగుల ఎత్తు పెరిగి స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది .వివరాల్లోకి వెళ్తే..గౌరిదేవిపేట గ్రామానికి చెందిన సారంగి అప్పారావు అనే వ్యక్తి తన ఇంటి పెరట్లో ఒక ఎర్ర బంతి మొక్కను నాటారు.దానికి క్రమం తప్పకుండా నీరు పోస్తూ సంరక్షంచడంతో,అది అసాధారణ రీతిలో ఎదుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఆ మొక్క పది అడుగుల ఎత్తుకు చేరుకోవడమే కాకుండా,పెద్ద ఎత్తున పూలతో కళకళలాడుతోంది.ఈ వింత మొక్క గురించి యజమాని అప్పారావు మాట్లాడుతూ,ఈ మొక్క ఇంత ఎత్తు పెరుగుతుందని నేను అస్సలు ఊహించలేదు.ఇప్పటికే దీనికి చాలా పూలు పూశాయి. అయితే, మొక్క పది అడుగుల ఎత్తు ఉండటంతో కింద నిలబడి పూలు కోయడం సాధ్యం కావడం లేదు.అందుకే ఇంటి స్లాబ్ పైకి ఎక్కి మరీ పూలు కోయాల్సి వస్తోంది,అని సంతోషంగా తెలిపారు.ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఉన్న ఈ భారీ బంతి మొక్కను చూడటానికి గ్రామస్తులు అప్పారావు ఇంటికి క్యూ కడుతున్నారు.ప్రకృతి సిద్ధంగా జరిగిన ఈ వింత ఇప్పుడు ఆ ప్రాంతంలో హాట్ టాపిక్‌గా మారింది.

# ఉప్పూడి బెతాని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలు






**కాట్రేనికోన ప్రజాజ్యోతి :9 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం ఉప్పుడీ బేత్తని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ ఎలిజిబిత్ రాణ్ణి మరియు పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాల్లా రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమైన పండగల్లో అతిపెద్దపండగ గా చెప్పుకునే సంక్రాంతి హడావిడి నాలుగురోజులు ముందుగానే వచ్చేసింది.కొత్తసంవత్సరం తొలిరోజుల్లో పాడిపంటలు పుష్కలంగా ఇంటిళ్లపాధి ఆనందాలతో భోగిమంటలతో,పిండివంటలతో,ఆడపిల్లలు అలంకరణల తో,అల్లుళ్ల హడావుడితో హాయిగా చేసుకునే సాంప్రదాయ బద్ధమైన సంక్రాంతిశోభను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కాట్రేనికోన మండలం ఉప్పుడీ బేత్తని స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయలు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.సంక్రాంతి పండుగలో ప్రతిఅంశాన్ని విద్యార్థులు క్రోడీకరించి ఆకర్షణీయమైన వేషధారణతో డాన్సులు మరియు ఆటపాటలతో విద్యార్థులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు.ముఖ్యంగా సంక్రాంతి పండుగలో ఇళ్ళముందు తారసపడే చక్కనైన రంగవల్లికలు,గొబ్బెమ్మలు, డుడూ బసవన్న హొయలు, పాడిపంటలు తీన్మార్ డ్యాన్సులు విద్యార్థులు కళ్లకు కట్టినట్టు చూపించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బద్వేల్ ఏపీ ఎన్జీవో నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మార్వో ఉదయభాస్కర్ రాజు



**బద్వేల్ జనవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్):** శుక్రవారం నాడు బద్వేల్ తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను బద్వేల్ మండల తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అనేది 76 సంవత్సరాలు చరిత్ర కలిగిన సంస్థ అని, ఉద్యోగుల యొక్క అనేక సమస్యలు మీద పోరాటాలు చేసి ఎన్నో సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు లో వారి హక్కుల కోసం నిరంతరం పోరాడటం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా బద్వేల్ తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ వారు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించడం చాలా మంచి పరిణామం అని కొనియాడారు. ఏపీ ఎన్జీవో,అసోసియేషన్ బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి.నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.శివరామి రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో శరవేగంగా రోడ్డుపనులు.



**జనవరి 9 డాక్టర్ ప్రతాప్ రాజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురం పట్టణంలో గత కొంతకాలంగా రోడ్డు గుంతలుగా ఉండి ప్రజల అవస్థలు పడడం గమనించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అధికారులతో మాట్లాడి వెంటనే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు పనులు జరుగుతుండడంతో కమలాపురం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీపాడుగ్రామానికి నీటి కష్టాలు. కలుషితమైన ఊటనీరే గ్రామస్తులకు గతి.




**అనంతగిరి మండలం. జనవరి 9. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ప్రభుత్వాలు మారిన గిరిజనుల తలరాతలు మారటం లేదు ఎన్ని పథకాలు పెట్టినా ఏమి ప్రయోజనం తాగడానికి చుక్క నీరు దొరకడం లేదు ఇది మళ్లీ పాడు గ్రామస్తులఆవేదన. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం లంగువర్తి పంచాయతీ పరిధి మళ్లీ పాడు గ్రామంలో సుమారు 20.కుటుంబాలు పోడు వ్యవసాయం. కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు .అయితే ఎన్నో ఏళ్లుగా గ్రామానికి మంచినీటి సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బంది పడుతున్నారు. ఎన్ని ఇబ్బందులు పడిన కష్టాలు తప్పడం లేదు గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరం గల కలుషితమైన ఊటగేడ్డ నీరు తెచ్చుకుని అన్ని అవసరాలకు ఉపయోగించుకుంటున్నారని మంచినీరుకు తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి మల్లెపాడు గ్రామస్తులకు ఏర్పడిందని జై భారత్ పార్టీ పార్లమెంట్ అరకు నియోజకవర్గ అధ్యక్షుడు బడ్నాయన చంటి ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజా జ్యోతిని కలిసి తెలిపారు. అధికారులు స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

# వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలి

## టిడిపి మైనార్టీ నాయకులు




**గుంతకల్లు జనవరి 9 (ప్రజా జ్యోతి):** వైసిపి నాయకులు రాజకీయ ఉనికిని కాపాడు కోవడానికి వాస్తవాలను వక్రీక రించడం సరికాదని వారు తప్పుడు ప్రచారాలు మానుకో వాలని గుంతకల్లు టిడిపి మైనార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కొంతమంది టీడీపీ అని చెప్పుకుంటున్న నాయకులు వైసీపీలో చేరారని చెబుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమ ని, సంబంధిత వ్యక్తే స్పష్టంగా చెబుతున్నాడు"నేను 2016 నుంచి టీడీపీలోనే ఉన్నాను" కానీ ఆ వ్యక్తి ఏ ఒక్కరోజు కూడా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని వ్యక్తి కేవలం కండు వా వేసుకున్నా డని పార్టీలో ఉన్నాడని ఎలా చెబుతారు?కండువా వేస్తే పార్టీ సభ్యత్వం వచ్చినట్టేనా?పార్టీ అంటే రంగు కాదౌసిద్ధాంతం, కార్యక్రమాలు, ప్రజల కోసం పోరాటం అన్న సిద్ధాంతం టిడిపిది,కానీ వైసీపీ నాయకులకు ఎవరు టీడీపీ వారో, ఎవరు కాదు అన్న కనీస అవగాహన కూడా లేకుండా వైసీపీ నాయకులు వైసీపీ కండువా కప్పి టిడిపి వాళ్ళు వైసీపీలో చేరారని మాట్లాడటం విడ్డూరంగా ఉంద ని మైనార్టీ నాయకులు అన్నా రు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గెలిచినప్పటి నుంచి గుంతకల్లు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు బాగా తెలుసు – – అది కళ్లముం దే కనిపిస్తున్న వాస్తవం, వైసిపి నాయకులు అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ఇలా ట్రిక్ ప్లే చేస్తున్నారు.వైసీపీ కళ్లబుల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో ఇక లేరు ఇది వాస్తవం, వైసీపీ నాయకులు ఒక ముఖ్య విషయం బాగా గుర్తుపెట్టు కోవాలి --- టీడీపీని "వీడే ప్రసక్తి" టిడిపిలో ఉన్న ఏ నాయకుడికీ లేదు,ఏ కార్యక ర్తకూ లేదా ఉండదు, టీడీపీ అంటే రాజకీయం వీడియోలపై కాదు, భయపెట్టడంపై కాదు, టిడిపి అంటే అభివృద్ధి మరియు సంక్షమం మరియు ప్రజల నమ్మకంపైనే నిలబడిం ది. మీ పరిపాలన చూసిన మీ స్వంత కౌన్సిలర్లే 11 మంది టీడీపీలోకి రావడం గుంతకల్ నియోజకవర్గంలో అభివృద్ధి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమక్షంలోనే జరుగుతుందన్న నమ్మకం ప్రజలకు ఉందని, అందుకే వైసిపి నాయకులు చీప్ ట్రిక్స్ ప్లే, వీడియోలు ప్లే చేస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని,కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నార ని, నిజం ఎవరిదో, నాటకం ఎవరిదో ప్రజలకు స్పష్టంగా తెలుసు, గుంతకల్‌లో నడు స్తోంది అభివృద్ధి రాజకీయ మౌతప్పుడు ప్రచార రాజకీ యా లకు ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం లో స్థానం లేదు అని మైనార్టీ నాయకులు పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు టిడిపి మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్, గుజారి ముహమ్మద్ ఖాజ, పిఎస్ .మస్తాన్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఫజ్లు రెహమాన్, జిల్లా అధికర ప్రతినిధి ఆటో ఖాజ, 27వ వార్డ్ ఇంచార్జ్ ఇలియాజ్, శంషు (ఫ్రైట్ మస్తాన్ / అంబులెన్స్ షామీర్ మెకానిక్ మస్తాన్, హుస్సేన్ పిరా తదితరులు పాల్గొన్నరు.

# అపిలేపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా ఘనంగా సంక్రాంతి సంబరాలు.

మన సంస్కృతి,సాంప్రదాయాలపై విద్యార్థులకు పండుగ రూపంలో అవగాహన.

ముందస్తు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు.



**కళ్యాణదుర్గం : జనవరి 9,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందిర్పి మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరిగింది. మరుగున పడిపోతున్న మన సంస్కృతి,సంప్రదాయాలను పండుగల పట్ల విద్యార్థులకు అవగాహన పరచేందుకు పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరాయుడు,ఉపాధ్యాయులు బొమ్మయ్య విద్యార్థులకు మూడు రోజుల సంక్రాంతి పండుగ ఏ విధంగా జరుపుకుంటారు అనే దాన్ని గురించి సపులంగా వివరించారు ముందుగా మొదటి రోజు భోగి పండుగ రోజు భోగి మంటలు వేసి,పిల్లలందరూ భోగి మంట చుట్టూ సంతోషంగా పాటలు పాడుతూ,నృత్యం చేశారు.అలాగే చిన్న పిల్లలకు భోగి పళ్ళు వేసి ఆశీర్వదించారు.విద్యార్థులు సప్రదాయంగా పట్టు బట్టలు మగ పిల్లులు పంచతో ఆకట్టుకొన్నారు.మరియు రెండవ రోజు సంక్రాంతి పండుగ రోజున పాలు పొంగించడం,ముగ్గులు వేసి చెరుకు గడలు ఉంచి,గొబ్బెమ్మలు పెట్టడం,గుమ్మడి కాయలు పెట్టి పిల్లలతో హరిదాసు వేషాలు వేయించి పాటల పాడించి ఉత్సాహంగా చేశారు.మిగతా మూడవరోజు కనుమ పండుగ నాడు రైతులకు వ్యవసాయంలో నిత్యం తోడుండే పశువులకి పూజలు చేశారు. జంతువు లను ప్రేమించాలని నిత్యం రైతు జీవితంలో పశువులు ప్రాముఖ్యత పిల్లలకు తెలిపారు.అనంతరం పిల్లలందరూ ఉత్సాహంగా గాలి పటాలు ఎగురవేశారు.సంతోషంగా ముందస్తు సంక్రాశీతి సంబరాలు జరుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరి,సురేష్,లోకేష్,రాజా,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# రీ--సర్వే పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలి

పాసుపుస్తకాల పంపిణీపై అధికారులకు కలెక్టర్ ఆదేశం



**బాపట్ల జనవరి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చేపట్టిన రీ--సర్వే ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ స్పష్టం చేశారు. రాజముద్రతో సిద్ధంగా ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన రెవెన్యూ అంశాల సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు, మండల తహసిల్దార్లతో కలెక్టర్ పలు కీలక అంశాలను చర్చించారు. ఈనెల 12వ తేదీలోగా రీ--సర్వే పాసుపుస్తకాల పంపిణీ పూర్తిచేయాలని, ప్రతి లబ్ధిదారుడికి ఈ--కేవైసీ ప్రక్రియ తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.కొన్ని మండలాలు, గ్రామాల్లో పంపిణీ శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకొల్లు మండలంలో 8 శాతం, వేటపాలెం మండలం కడవకుదురు గ్రామంలో 7.96 శాతం పురోగతి మాత్రమే ఉండటాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. పాసుపుస్తకాలు సిద్ధంగా ఉన్నప్పటికీ పంపిణీ ఆలస్యం కావడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు.ప్రస్తుతం 30 గ్రామాల్లో నాలుగో విడత రీ--సర్వే కొనసాగుతోందని, క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా పరిశీలించిన తరువాతే తుది నమోదు చేయాలని ఆదేశించారు. రీ--సర్వే నిక్కచ్చిగా జరిగితేనే భూ వివాదాలు తగ్గి ప్రజలకు న్యాయం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. భూ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.కుల ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులను సుమోటోగా విచారించి సంబంధిత వెబ్‌సైట్‌లో ఉంచాలని ఆదేశించారు. సాధారణంగా వచ్చే అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా వేగంగా పరిష్కరించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువీకరణ పత్రాల విచారణలో జాప్యం తలెత్తకూడదని స్పష్టం చేశారు.నీటి తీరువా పన్నులు లక్ష్యనుసారం వసూలు చేయాలని, పన్నుల వసూలులో నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఇంటి నివేశన స్థలాలు, గృహ నిర్మాణాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ హితవు పలికారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, రామలక్ష్మి, లావణ్య, సర్వే ల్యాండ్ ఏడి అల్తాఫ్, ఈడీఎం కుమార్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయూ రాష్ట్ర శాఖ ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



**దువ్వూరు, జనవరి 09 ( ప్రజా జ్యోతి )** ఎస్టీయూ రాష్ట్ర శాఖ ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను దువ్వూరు మండలం పుల్లారెడ్డి పేట లో పాఠశాల లో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన కీ.శే. జి. వెంకటసుబ్బన్న సైన్స్ టీచర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు నాగేంద్ర ఉపాధ్యాయులు దువ్వూరు మండలంలోని ఉన్నత పాఠశాలలకు పంపిణి చేయుటకు ఎంఈఓ రమణయ్య స్టడీ మెటీరియల్ ను శుక్రవారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్టీయూ దువ్వూరు మండల కార్యకర్తలు వెంకటేశ్వర బాబు, రమేష్, నాగరాజు, భాస్కర్, రవి, ఈశ్వర్, మురళీ తదితరులు పాల్గొన్నారు .

# పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ.



**కళ్యాణదుర్గం : జనవరి 9,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందిర్పి మండల పరిధిలోని ఎనుముల దొడ్డి పంచాయితీ సచివాలయంలో నేడు అగ్రికల్చర్ అసిస్టెంట్ ఫిరా ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది.ఈ క్రమంలో రైతుకు సంబంధించిన ఆధార్ కార్డు ను,ఉపయోగించి,ఒక ఆధార్ కార్డుకి రెండు బస్తాల యూరియా చొప్పున రైతులకు అందజేయడం జరిగింది.యూరియాను పొందడానికి కావాల్సినవి రైతుకు సంబధించిన ఆధార్ కార్డు ను తీసుకొని సచివాలయ సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్ ఫీరా ను సంప్రదించగా రైతు ఆధారాలు వారు సంప్రదించి ప్రతి రైతుకు ఒక ఆధార్ కు రెండు యూరియా బస్తాలు చొప్పున అందించడం జరుగుతుందని అగ్రికల్చర్ అసిస్టెంట్ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాయల సిబ్బంది,అగ్రికల్చర్ అసిస్టెంట్ ఫీరా,గ్రామ కమిటీ అధ్యక్షులు బి.గంగాధర్,మాజీ సర్పంచ్ కె.ఎన్.రామాంజినేయులు,టీడీపీ పార్టీ కార్యకర్తలు, రుద్రంపల్లి రైతులు పాల్గొనడం జరిగింది.

# రవిలో సాగుచేసిన పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతుల పైన శిక్షణా కార్యక్రమం.

కె తిమ్మాపురం, రాజు గురువాయపల్లె గ్రామాల రైతులతో రబీలో సాగు చేసిన పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతుల పైన పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం.


రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించడం సులభతరం డి ఆర్ సి ఏవో కె స్వాతి మరియు డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ యన్.క్రిష్ణ ప్రియ.

రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేస్తే వ్యవసాయం లాభసాటిగా ఉంటుంది అన్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**జనవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ముద్దనూరు మండలంలోని కె తిమ్మాపురం రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతు సోదరులకు రబీ పంటల్లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమంను జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కె స్వాతి మరియు డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ యన్.క్రిష్ణ ప్రియ స్థానిక మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ సి ఏవో కె స్వాతి మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ మరియు మేలైన పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేసుకోవాలి అని సూచించారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయ పైన మక్కువ చూపాలని తెలిపారు. తదుపరి డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ క్రిష్ణ ప్రియ మాట్లాడుతూ జీవన ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో జీవ న ఎరువుల ప్రాముఖ్యత మరియు వాడకునే విధానం గురించి అవగహన కల్పించారు. మంచి రకాలను సాగు చేసుకుంటే అధిక దిగుబడులు సాధించడం చాలా సులభం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను ఉపయోగించి మేలైన యాజమాన్య పద్ధతులను అనుసరించి వ్యవసాయాన్ని సులువుగా చేసుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని రైతులను కోరారు.ప్రతి రైతు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా అమలు చేసే అన్నీ పథకాల గురించి అవగాహన పొందాలి అన్నారు. రైతులకు అందుబాటులో జిప్సం,వేపనూనే,క్రిమిసంహారక మందులు ఉన్నాయని తెలిపారు.తదుపరి రైతులకు డి ఆర్ సి కార్యాలయం తరుపున రైతులకు వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ పంటల్లో మేలైన పద్ధతుల గురించి తెలుసుకునే కరపత్రాలు,పుస్తకాలను రైతులకు అందించారు.అనంతరం శిక్షణ పొందిన రైతులకు శిక్షణా ధ్రువ పత్రాలను అందించారు.సమావేశం అనంతరం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. భోజనం చేసిన తదుపరి శనగ పంటను రైతులతో కలసి పరిశీలించి శనగ పంటలో పూత మరియు కాయలను పరిశీలించారు. పొలాల్లో అక్కడక్కడ ఎండు తెగులు,వేరు కుళ్ల ఆశించింది అని రైతులు తెలిపారు. దీని నివారణకు హెక్సాకొన జోల్ 2 యమ్ యల్ ఒక్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు.పూతతో ఉన్న పొలాల్లో 13.0.45 పొటాషియం నైట్రేట్ ను లీటరు నీటిలో10 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలి అన్నారు.రైతులు విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వాడరాదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వి ఏ ఏ కె సందీప్ కుమార్, సుచరిత,సుధాకర్ పకృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ,మరియు గ్రామ నాయకుడు బి.ప్రసాద్ రెడ్డి మరియు తదితర రైతు సోదరులు పాల్గొన్నారు.

# మీసాల మురళి కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ యువనేత చిరంజీవి నాగ్



**సరుబుజ్జి , ప్రజా జ్యోతి న్యూస్:** సరుబుజ్జిలి మండలం మూల సవాలాపురం పంచాయతీ పరిధిలో తురకపేట గ్రామంలో వైస్సార్ పార్టీ నాయకులు మీసాల మురళిని పరావర్శించిన వైఎస్సార్సీపీ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పరామర్శించారు .మురళి ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలిసిన చిరంజీవి నాగ్ గ్రామంలో ఆయన నివాసంలో కలిసి పరామర్శించి ,ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. చిరంజీవి నాగ్ తో పాటు స్థానిక నాయకులు సారిపల్లి శ్రీను , సర్పంచులు పెడాడ చిరంజీవి ,బెండి అప్పల నాయుడు, బొడ్డేపల్లి హరి, నాయకులు ఎడ్ల ఈశ్వరరావు, ఊటపల్లి రామకృష్ణ తదితరలు ఉన్నారు.

# సూర్యలంక బీచ్ అభివృద్ధికి గడువు ఖరారు

సెప్టెంబర్ లోపు పనులు పూర్తి చేయాలి -- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల జనవరి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరంలో కొనసాగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం పరిశీలించారు. బీచ్‌ను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద రూ.97 కోట్లతో చేపట్టిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. అభివృద్ధి పనులకు కేటాయించిన స్థలాలను మ్యాప్ ద్వారా పరిశీలించి, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను ప్రత్యక్షంగా సందర్శించారు. పనులు ఆలస్యం కాకుండా ఒకదాని వెంట ఒకటి ప్రారంభించాలన్నారు.నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. సూర్యలంక బీచ్‌లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు సెప్టెంబర్ నెలాఖరు లోపు పూర్తి కావాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల తహసిల్దార్ సలీమా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, ఎంపీడీవో, సర్వేయర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కడపలో గండికోట ఉత్సవాల సందడి..

శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ!



**జనవరి 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఈనెల 11, 12, 13 తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న గండికోట ఉత్సవాలను పురస్కరించుకుని, నేడు కడప నగరంలో జాతీయ జెండాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి హాజరై యువతలో ఉత్సాహాన్ని నింపారు. రాజీవ్ మార్గ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ.. ఎర్రముక్కపల్లి, సంధ్య సర్కిల్, ఐటిఐ సర్కిల్, బిల్డప్ సర్కిల్, వినాయక నగర్, అల్మాస్పేట, మాసాపేట, అన్నమయ్య సర్కిల్, అప్సర సర్కిల్ మీదుగా వై జంక్షన్ వరకు అట్టహాసంగా సాగింది. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని శ్రీనివాస్ రెడ్డి మరియు కార్యకర్తలు చేసిన నినాదాలతో కడప వీధులు మార్మోగాయి. గండికోట ఉత్సవాలను విజయవంతం చేయాలని శ్రీనివాస రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి కార్పొరేటర్స్,టీడీపి రాష్ట్ర డైరెక్టర్,నగర అధ్యక్షులు,టీడీపి కార్యకర్తలు, ప్రజలు, అందరు పాల్గొన్నారు.

# ఈ నెల 12 న రెడ్డిపేట లో మెగా రక్తదాన శిభిరం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఈ నెల 12 వ తేదీ సోమవారం నాడు స్వామి వివేకానంద యువజన దినోత్సవం సందర్భంగా సోషల్ సర్వీస్ వర్కర్ ఆర్ కృష్ణారావు ,రెడ్డిపేట గ్రామ యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి ( రిమ్స్ ) సౌజన్యంతో మెగా రక్తదాన వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని , ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణారావు కోరారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మురళిరాజు




**కాకినాడ జిల్లా జనవరి 9( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** శంఖవరం మండలం గౌరంపేట గ్రామపంచాయతీ గొశిది గ్రామంలో సంక్రాంతి కానుక పేరుతో సుమారు 100 మంది గిరిజన మహిళలు కు చీరలు పంపిణీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఉ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఉ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో గౌరంపేట గ్రామ సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు ,శంఖవరం మాజీ జడ్పీటీసీ ఈగల అప్పారావు ,గౌరంపేట ఎంపీటీసీ ,వైస్సార్సీపీ నాయకులు దేవుళ్ళు ,బౌవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ ,బొల్లు నాగేశ్వరరావు ,నానిపల్లి వెంకన్న, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# కరియప్ప కుటుంబానికి వరప్రసాద్ అండ్ టీం ఆర్థిక సహాయం

**మడకశిర, (ప్రజా జ్యోతి)నియోజకవర్గ ఇన్చార్జ్ జనవరి 9:** గుడిబండ మండలంలోని కల్లురప్పం గ్రామానికి చెందిన కరియప్ప అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న వరప్రసాద్ అండ్ టీం, కరియప్ప కుటుంబాన్ని పరామర్శించేందుకు వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా కరియప్ప భార్య తిమ్మక్కకు రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కేవలం ఆర్థిక సహాయంతోనే కాకుండా, భవిష్యత్తులో ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వరప్రసాద్ తెలిపారు. ఈహృదయపూర్వక సహాయానికి తిమ్మక్క కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రఘు, శివ, లోకేష్, రాధాకృష్ణ, నాగేంద్ర, ఏ. గోపాల్, బి. గోపాల్ తదితరులు పాల్గొన్నారు. సహానుభూతితో స్పందించిన వారందరికీ కరియప్ప కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# సంక్రాంతి రద్దీని ఆసరాగా చేసుకుని అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

-- డీటీఓ పరంధామ రెడ్డి



**బాపట్ల జనవరి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల నుంచి అధిక బస్ ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె. పరంధామ రెడ్డి ప్రైవేట్ బస్ ఆపరేటర్లను హెచ్చరించారు.శుక్రవారం బాపట్లలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రైవేట్ బస్ యజమానులు, ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి సెలవుల కారణంగా ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందని, దీనిని అవకాశంగా తీసుకుని చార్జీలు పెంచడం తగదని స్పష్టం చేశారు.ప్రైవేట్ బస్సుల ఛార్జీలు ఆర్టీసీ ప్రత్యేక సందర్భాల్లో నిర్ణయించిన రేట్లకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతే ముఖ్యమని పేర్కొంటూ, బస్సులను పూర్తిగా కండిషన్‌లో ఉంచుకోవాలని, ఎమర్జెన్సీ డోర్లు, ఎస్కేప్ హ్యాచెస్ వినియోగంపై ప్రయాణ ప్రారంభ సమయంలోనే సిబ్బంది ద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు తగిన అనుభవం ఉన్న వారినే డ్రైవర్లుగా నియమించుకోవాలని, అర్హతలేని వ్యక్తులను డ్రైవింగ్‌కు అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రయాణ సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా రవాణా శాఖ కంట్రోల్ రూమ్ సెల్ నంబర్ 9281607001కు ఫిర్యాదు చేయాలని ప్రయాణికులను కోరారు.ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి. రంగా రావుతో పాటు పలువురు బస్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ కుటుంబ సభ్యుడు మృతి,నివాళు లర్పించిన ఉమామహేశ్వర నాయుడు.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ : జనవరి 9,(ప్రజా జ్యోతి).:** కళ్యాణదుర్గం రూరల్ మండలం విట్లంపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రామచంద్రప్ప సోదరుడు రెడ్డప్ప (దుర్గప్ప) అనారోగ్య కారణంగా మృతిచెందగా విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కార ఖర్చుల నిమిత్తం ఐదువేల (5000) రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్యప్ప,నాయకులు వై.దొనస్వామి,కె. దోనస్వామి,చి దానంద,రామాంజనేయులు,తిప్పేస్వామి,రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమాఖ్య లీడర్లకు స్వచ్ఛ రథం గురించి అవగాహనా



**దువ్వూరు, జనవరి 09 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం అన్ని గ్రామ పంచాయతీ ల గ్రామ సమాఖ్య లీడర్లకు స్వచ్ఛ రథం గురించి శుక్రవారం ఎంపీడీఓ సుబ్బారెడ్డి మండల సమాఖ్య కార్యాలయంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి గ్రామాలలో స్వచ్ఛ రథం వస్తుందని.గ్రామ సమాఖ్య లీడర్లకు స్వచ్ఛ రథం గురించి వివరించారు. ప్రజల నుంచి మీ వస్తువులను సేకరించి అందుకు సమానమైన నిత్యవసర వస్తువులు అందజేయబడినని తెలిపారు. ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ కవర్లు, పాల ప్యాకెట్ కవర్లు, ప్యాకింగ్ కవర్లు, న్యూస్ పేపర్లు, ఇనుము, పుస్తకములు, అగ్గిపెట్టెలు మందు బాటిల్లు, వంటి వస్తువులు తీసుకుని, స్వచ్ఛ రథం వారు కొబ్బరి నూనె బాటిల్స్, సర్ఫ్ ప్యాకెట్, బట్టల సబ్బులు, టీ, బ్లూ కాఫీ ప్యాకెట్స్, లేస్ ప్యాకెట్లు, పేస్టులు, క్యాంపు ప్యాకెట్లు, టూత్ బ్రష్ లు, పెన్నులు, పెన్సిల్ లు, గోధుమపిండి, వేరుశనగ గుళ్ళు, కందిపప్పు, వంటి వస్తువులు ఇవ్వబడును ఆయన తెలిపారు. వీటిపై మీరు కూడా డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించాలని గ్రామ సమాఖ్య లీడర్లకు తెలిపారు.ఏపీఎం వేణుగోపాల్ రెడ్డి మరియు మహిళలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం



**ముత్తుకూరుముత్తుకూరు ఫైల్ నెంబర్ 3** :. జనవరి 9 ( ప్రజా జ్యోతి )కృష్ణపట్నం గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ కామాక్ష దేవి సిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప స్వాములు ఘనంగా అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరుతున్న నేపథ్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు.గూడలి సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. అయ్యప్ప స్వాములు జి. రూపేష్ శర్మ. శంకర్ శర్మ సి వి ఆర్ హరి బాబు పూజా కార్యక్రమం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షంచారు పై కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు.భవాని స్వాములు స్థానిక గ్రామస్తులు వందలాదిమంది పై కార్యక్రమానికి విచ్చేసి స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఆలయ అర్చకులు నగేష్ శర్మ స్వామి అలంకరణతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం జరిగింది ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భవాని స్వాములు స్థానిక భక్తులు పాల్గొన్నారు

## వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు..



**అనంతసాగరం జనవరి 9,ప్రజా జ్యోతి :** అనంతసాగరం మండల కేంద్రంలోని వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థులు గాలిపటాలు ఎగురవేసి ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు మోటారు వెహికల్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీ చిట్టిబాబు, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాములు హాజరై ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీ షేక్ ఖాదర్ వలి, డైరెక్టర్ శ్రీ షేక్ జిలానీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు



**గుంతకల్లు జనవరి 9 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఉరవకొండ రోడ్డులో గల వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యజమాన్యం తమ పిల్లలకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాల డైరెక్టర్ మంజునాథ్, కరస్పాండెంట్స్ ఓంకారప్ప, గురు, ప్రధాన ఉపాధ్యాయు రాలు నాగమణి, సీఈఓ శ్రీనివాస్, ప్రైమరీ ఇన్చార్జి సరోజమ్మ, డ్రాయింగ్ మాస్టర్ శ్రీధర్ పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులతో, విద్యార్థులతో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి విశిష్టలు తెలియజే సేందుకు చిన్నారులకు సంప్రదాయ వస్త్రధారణతో అందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులు రంగురంగుల గాలిపటాలు ఎగురవేయడం పాఠశాలలో పండగ వాతావరణం కనిపించేలా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.

# సంక్రాతి కి కోడి పందేలు నిషేధం.

ఐ టి డి ఎ. ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్




**చింతూరు జనవరి. 9 ప్రజాజ్యోతి :** రాబోయే సంక్రాంతి (పొంగల్) పండుగల సందర్భంగా, పోలవరం జిల్లా, చింతూరు డివిజన్ పరిధిలో కోడి పందాలు (కోడి పందెములు) నిర్వహించడం, ఏర్పాటు చేయడం, అనుమతించడం, పాల్గొనడం పూర్తిగా నిషేధించబడిందని ఐటిడిఏ, చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

జంతు క్రూరత్వ నిరోధక చట్టం, 1960 ప్రకారం కోడి పందాలు జంతువులపై క్రూరత్వం, అక్రమ బెట్టింగ్, ప్రజా శాంతి భంగానికి దారితీసే చర్యలుగా గుర్తించబడ్డాయని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోవని స్పష్టం చేశారు.ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయడానికి రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, గిరిజన సంక్షమం, అటవీ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందాలు జరగే అవకాశమున్న గ్రామాలు, ఖాళీ ప్రదేశాలు, ప్రైవేట్ భూములను ముందుగానే గుర్తించి పర్యవేక్షణ, పేట్రోలింగ్, తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీల ద్వారా, ప్రజా ప్రకటనలు, సమావేశాల ద్వారా కోడి పందాలు నిషేధించబడిన విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కోడి పందాలకు సంబంధించి ఏ విధమైన వ్రాతపూర్వక లేదా మౌఖిక అనుమతులు ఇవ్వరాదని, ప్రభుత్వ లేదా ప్రైవేట్ భూములను,ఉపయోగించరాదని రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ స్థాయి అధికారులు తమ పరిధిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఎలాంటి ప్రయత్నాలు జరిగినా వెంటనే నివేదించాల్సిందిగా ఆదేశించారు.ఈ ఆదేశాల అమలును పోలీసు శాఖ వారు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారని, ఉల్లంఘనలు గుర్తించిన చోట తక్షణమే చర్యలు తీసుకుంటారని తెలిపారు.అన్ని శాఖల అధికారులు ఈ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి విరుద్ధ చర్యలు జరిగినా తీవ్రంగా పరిగణించబడతాయని ప్రాజెక్ట్ అధికారి స్పష్టం చేశారు.చింతూరురాబోయే సంక్రాంతి (పొంగల్) పండుగల సందర్భంగా, పోలవరం జిల్లా, చింతూరు డివిజన్ పరిధిలో కోడి పందాలు (కోడి పందెములు) నిర్వహించడం, ఏర్పాటు చేయడం, అనుమతించడం, పాల్గొనడం పూర్తిగా నిషేధించబడిందని ఐటిడిఏ, చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.జంతు క్రూరత్వ నిరోధక చట్టం, 1960 ప్రకారం కోడి పందాలు జంతువులపై క్రూరత్వం, అక్రమ బెట్టింగ్, ప్రజా శాంతి భంగానికి దారితీసే చర్యలుగా గుర్తించబడ్డాయని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోవని స్పష్టం చేశారు.ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయడానికి రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, గిరిజన సంక్షమం, అటవీ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందాలు జరగే అవకాశమున్న గ్రామాలు, ఖాళీ ప్రదేశాలు, ప్రైవేట్ భూములను ముందుగానే గుర్తించి పర్యవేక్షణ, పేట్రోలింగ్, తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీల ద్వారా, ప్రజా ప్రకటనలు, సమావేశాల ద్వారా కోడి పందాలు నిషేధించబడిన విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కోడి పందాలకు సంబంధించి ఏ విధమైన వ్రాతపూర్వక లేదా మౌఖిక అనుమతులు ఇవ్వరాదని, ప్రభుత్వ లేదా ప్రైవేట్ భూములను ,ఉపయోగించరాదని రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ స్థాయి అధికారులు తమ పరిధిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఎలాంటి ప్రయత్నాలు జరిగినా వెంటనే నివేదించాల్సిందిగా ఆదేశించారు.ఈ ఆదేశాల అమలును పోలీసు శాఖ వారు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారని, ఉల్లంఘనలు గుర్తించిన చోట తక్షణమే చర్యలు తీసుకుంటారని తెలిపారు.అన్ని శాఖల అధికారులు ఈ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి విరుద్ధ చర్యలు జరిగినా తీవ్రంగా పరిగణించబడతాయని ప్రాజెక్ట్ అధికారి స్పష్టం చేశారు.'

# బడుగుల జీవితాలలో తెలుగు రేఖ: ఫాతిమా షేక్

### సరోజినీ నాయుడు బాలికల పాఠశాలలో ఘనంగా ఫాతిమా షేక్ జయంతి వేడుకలు



**గుంతకల్లు జనవరి 9 (ప్రజా జ్యోతి):** బలహీన వర్గాల మహిళలు, ముస్లిం బాలికలక విద్య హక్కుల ని వాటి సాధనకు అక్షరమే ఆయుధ మని నమ్మిన సమాజ సేవకురాలు, ఆధునిక భారతదేశపు తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 195వ జయంతి సందర్భం గా శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని సరోజినీ నాయుడు బాలికల ఉన్నంత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య అధ్యక్షతన, సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పులే దంపతుల విగ్రహాలకు మరియు ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఫాతిమా షేక్ మహిళలకు, ముఖ్యంగా దళితులు, ముస్లిం బాలికలకు విద్య అందాలనే దృఢ సంకల్పంతో తన జీవితాన్ని అంకితం చేశారు. శూద్రులు, అట్టడుగు వర్గాలవారంటూ ముద్ర వేసి, మహిళలకు సైతం విద్యను అందుబాటులో లేకుండా చేసిన ఆ కాలంలో అందరికీ విద్య అందుబాటు లోకి రావాలని బాలికలకు విద్యాబోధన చేసిన ఆధునిక భారత తొలి ఉపాధ్యాయు రాలు సావిత్రీబాయి పూలే కాగా ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్. 1831లో సావిత్రీబాయి పూలే జనవరి 3న, ఫాతిమా షేక్ జనవరి 9న జన్మించారు. ఇద్దరూ నాటి విపత్కర పరిస్థితులను,సామా జిక కట్టుబాట్లను ఎదిరించి బాలికలకు విద్యాబోధన చేసి అనేక కష్టనష్టాలను ఎదుర్కొ న్నారని, అలాంటి గొప్ప వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షరాలు తోక భారతి మాట్లాడుతూ దళితులు, బాలికలు, ఇతర కులాల వారికి విద్యాబోధన చేసినం దుకు సావిత్రీబాయి పూలే దంపతులను ఊరి నుండి తరిమివేసిన సంగతి తెలుసు కుని ఫాతిమా షేక్, ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్ పూణే లోని తమ ఇంట ఆశ్రయం కల్పించారు. పూలే దంపతులు 1848లో పూణే నగరంలోని ఉస్మాన్ షేక్ నివాసంలో స్థాపిం చిన తొలి మహిళా పాఠశాల లో ఫాతిమా షేక్ తొలి విద్యార్థి. సావిత్రీ బాయి పూలే కలను సాకారం చేసేందుకు నాడు ఉస్మాన్ షేక్ నివాసమే బడిగా మారింది. ఆ తర్వాత ఇద్దరూ కలిసి పూణె పరిసర ప్రాంతాల్లో పలు పాఠశాలలను, వసతి గృహాలను ప్రారంభించా రు. సావిత్రీ బాయితో కలిసి బలహీన వర్గాల విద్య కోసం సాగిన అక్షర ఉద్యమంలో ఫాతిమా షేక్ భాగస్వాముల య్యారు. అప్పటికే ఉర్దూ భాష నేర్చుకున్న ఫాతిమా పూలే దంపతుల దగ్గర మరాఠీ భాష ను నేర్చు కున్నారు. అలా విద్యాభ్యాసం చేసి జ్యోతీరావ్ పూలే ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే, ఫాతిమాలు అహ్మద్ నగర్‌లోని మేడమ్ సింధియా ఫెరారే మిషనరీ స్కూల్‌లో ఉపాధ్యాయ శిక్షణ తీసుకుని ప్రవేశ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అధికారిక ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయ వృత్తి విద్యా శిక్షణ పొందిన తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా ఫాతిమా షేక్ ప్రశంసలందుకున్నారు. 1856లో సావిత్రీ బాయి అనారోగ్యం కారణంగా చాలా రోజులు పుట్టింట్లోనే గడిపారు. ఆ సమయంలో పాఠశాలల నిర్వహణ బాధ్యతలను ఫాతిమానే చూసుకున్నారు. పూలే దంపతులు నిర్వహిస్తు న్న ఐదు పాఠశాలల్లో ఫాతిమా షేక్ బాలికలకు విద్యను బోధిం చారు. 1851లో ముంబైలో ఫాతిమా షేక్ స్వంతంగా రెండు పాఠశాలలను స్థాపించి బాలిక లతో పాటు దళిత పిల్లలకు కూడా విద్యాబోధన చేశారు. బాలికల విద్యా బోధనలో జీవితాంతం కృషి చేసిన ఫాతిమా 1900 అక్టోబర్ 9న కన్ను మూశారు అని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే మహిళ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయురాలు రెహామాత జహన్ ను శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు బి. రామాంజనే యులు, ఆర్. ప్రవీణ్ కుమార్, బాష్ సేఫ్ జిల్లా ట్రెజరర్ కే.నాగేశ్వరరావు నాయక్, మాజీ కౌన్సిలర్ ఓ.చంద్రయ్య, ఆనంద్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు రెహామాత జహన్, జ్యోతి, లలితా బాయి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ప్రజలకు ,ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా ప్రజాదర్బార్
- విజయవాడ సెంట్రల్ లో ప్రజాదర్బార్ కు విశేష స్పందన
- ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే బోండా ఉమా





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించిoది. ఈ సందర్భంగా తమ సమస్యలను తెలియజేయడానికి వచ్చిన ప్రజల నుండి ఎమ్మెల్యే బోండా ఉమా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణా రావు ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ వ్యక్తిగత , సామాజిక సమస్యలను నేరుగా వారికి తెలియజేశారు. అర్జీలను శ్రద్ధగా విని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల ద్వారా త్వరగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని అన్నారు.ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ,ప్రభుత్వానికి మధ్య నేరుగా అనుసంధానం ఏర్పడుతుందన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. అనుభవం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో ఆంధ్ర రాష్ట్రాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు. అభివృద్ధి ,సంక్షమాన్ని సమపాళ్లలో తీసుకువెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతీ అర్జీకి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై మధుడిలో అవగాహన

## అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల హెచ్చరిక



**మడకశిర, (ప్రజా జ్యోతి) నియోజకవర్గ ఇన్చార్జ్ జనవరి 9 :** రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలపై గ్రామస్థుల్లో అవగాహన పెంపొందించేందుకు మధుడి గ్రామంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజకుమార్, ఎస్ఐ శోభా రాణి పాల్గొని గ్రామ ప్రజలకు ముఖ్యమైన సూచనలు చేశారు.ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించిన అధికారులు, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.అలాగే, జూదం, మట్కా, అక్రమ మద్యం, గంజాయి, ఇసుక అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామ భద్రత కోసం కూడళ్లు, దుకాణాలు, దేవాలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.చోరీలు, ఫ్యాక్షన్, రౌడీయిజం వంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజల సహకారం అవసరమని, పోలీసులకు సమాచారం అందించడంలో ముందుండాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,